DATE: 06-05-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 32
పేజీలు - 08
వెల: రూ 5/-
prajamantalu.com

శుక్రవారం 06 మే, 2022



తెలంగాణ రాజ్యసభ స్థానానికి 30న ఎన్నిక షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం 5లో



మా ప్రశ్నలకు సమాధానం చెప్పాకే అడుగు పెట్టండి బయ్యారం ఉక్కు, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, కాళేశ్వరం 2లో

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,




# అవినీతి పాలన

## ఎక్కడిక్కడ గ్రామాల్లో నిలదీయండి
## కేసీఆర్ అవినీతిపై పోరాటం చేయండి
## కాళేశ్వరం అవినీతిపై గ్రామాల్లో చర్చచేయిండి
## బీజేపీ మినహా అన్నీ కుటుంబ పార్టీలే
## బీజేపీ పదాధికారుల సమావేశంలో నడ్డా పిలుపు

**మహబూబ్‌నగర్,మే5:** కాంగ్రెస్‌తో సహా దేశంలోని అన్ని పార్టీలు సహా కుటుంబ పార్టీలేనని భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా విమర్శించారు. కేసీఆర్ అవినీతిపై నాయకులు ప్రశ్నించాలని సూచించారు. బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మహబూబ్ నగర్‌లో నిర్వహించిన భాజపా పదాధికారుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తెలంగాణలో భాజపాకి మంచి అవకాశాలు ఉన్నాయని నడ్డా తెలిపారు. కేసీఆర్ సర్కార్ అవినీతిపై నాయకులంతా నిలదీయాలని సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వెల్లడించారు. . బూత్ స్థాయి నుంచి పార్టీ విస్తరణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జేపీ నడ్డా సూచించారు. దళిత బస్తీలకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవాలని వివరించారు. యువమోర్చా, యువజన సంఘాలు, స్పోర్ట్స్ పర్సన్స్‌తో మాట్లాడాలని తెలిపారు. మహిళా మోర్చా స్వయం సహాయక బృందాలతో సమావేశాలు ఏర్పాటు చేయాలని జేపీ నడ్డా దిశానిర్దేశం చేశారు. నేను పార్టీ కోసం పనిచేస్తున్నాను అని కాకుండా.. పార్టీ నాకు పనిచేసే అవకాశం ఇచ్చిందని ఫీల్ కావాలని నేతలకు వివరించారు. ముందస్తు ప్రణాళిక లేకుండా జిల్లా పర్యటనలు చేయకండని నడ్డా సూచించారు. ఏం మాట్లాడాలో ముందే సన్నద్ధం కావాలని.. కేసీఆర్ సర్కార్ అవినీతి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై మాట్లాడాలంటే నెల రోజుల ముందే నిర్ణయించుకోవాలని తెలిపారు. తెలంగాణలో కొత్త వారు పార్టీలో చేరేందుకు సుముఖంగా ఉన్నారని.. అలాంటి వారిని ఆహ్వానించాలని స్పష్టం చేశారు. పార్టీలో ప్రాధాన్యతపై ఇంకొకరితో పోల్చుకోవద్దని.. ఇలాంటి అవకాశం మరోసారి రాదని తెలిపారు. కష్టపడి పనిచేసి పార్టీని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని పార్టీ అధ్యక్షుడిగా మీకు విజ్ఞప్తి చేస్తున్నానని వెల్లడించారు. అందరితో మీ కన్నా బలమైన నేతలను - మిగతా 2లో

# ఆదిలాబాద్ కేంద్రంగా భారీ ఉగ్రకుట్ర

- పాక్ నుంచి ఆదిలాబాద్‌కు ఆయుధాల సరఫరా
- నలుగురు ఉగ్రవాదులను అరెస్ట్ చేసిన హర్యానా పోలీసులు



న్యూఢిల్లీ,మే5: భారత్‌పై ఎప్పుడూ విషం చిమ్ముతుండే పాకిస్థాన్ తలపెట్టిన మరో భారీ కుట్రను హరియాణా పోలీసులు భగ్నం చేశారు. గురువారం ఉదయం నలుగురు అనుమానిత ఉగ్రవాదులను కర్నాల్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి పెద్ద ఎత్తున బుల్లెట్లు, గన్‌పౌడర్ కంటైనర్‌లను స్వాధీనం చేసుకున్నారు. మధుబన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారిస్తే అసలు బాగోతం బయటపడింది. తెలంగాణలోని ఆదిలాబాద్ కేంద్రంగా పాకిస్థాన్ పన్నిన భారీ ఉగ్ర కుట్రగా హరియాణా పోలీసులుగుర్తించారు. పాకిస్థాన్ నుంచి పెద్ద ఎత్తున బుల్లెట్లు, మందుగుండు సామగ్రిని అందుకుని ఆదిలాబాద్‌కు తరలిస్తున్న నలుగురు ఉగ్రవాద అనుమానితులను పోలీసులు అరెస్టు చేశారు. ఆయుధ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు, మణిపూర్‌లో గురువారం తెల్లవారుజామున బాంబు పేలుడు కలకలం సృష్టించింది. పోలీసుల కథనం ప్రకారం.. నిందితులు పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాదులతో టచ్‌లో ఉన్నారు. పాక్ ఉగ్రవాదులు చెప్పిన విధంగా నిందితులు తెలంగాణలోని ఆదిలాబాద్‌కు మందుగుండు సామగ్రిని తరలిస్తున్నారు. నిందితులను గుర్‌ప్రీత్, అమన్‌దీప్, పర్మిందర్, భూపిందర్‌గా పోలీసులు గుర్తించారు. నిందితుడు గుర్‌ప్రీత్‌కు ఫిరోజ్‌పూర్ జిల్లాలో డ్రోన్ ద్వారా పేలుడు పదార్థాలు అందాయి. వీరు నాందేడ్‌కు పేలుడు పదార్థాలను తరలించే సమయంలో పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయమైన వర్గాల సమాచారం మేరకు పోలీసులు వారిని బస్తారా టోల్ ప్లాజా సమీపంలో చాకచక్యంగా అరెస్ట్ చేశారు. వారిలో ముగ్గురు ఫిరోజ్‌పూర్‌కు, మరొకరు లుథియానాకు చెందినవారని తెలిపారు. ఒక పిస్టల్, 31 లైవ్ క్యాట్రిడ్జ్‌లు, పేలుడు పదార్థాలతో కూడిన - మిగతా 2లో

# జోష్ నింపేనా?

## నేటినుంచి రెండ్రోజుల పాటు రాహుల్ పర్యటన
## వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో రైతు సంఘర్షణసభలో ప్రసంగం
## రైతలు సంక్షేమం కోసం వరంగల్ డిక్లరేషన్ ప్రకటన
## సభకోసం భారీగా ఏర్పాట్లు చేసిన కాంగ్రెస్ నేతలు
## గల్లీనుంచి ఢీల్లీవరకు ఐక్యతారాగంతో కదలిన నేతలు

**హైదరాబాద్,మే5 విజయంన్యూస్:** తెలంగాణలో కాంగ్రెస్ పునరుత్తేజమే లక్ష్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రెండురోజుల పర్యటనకు వస్తున్నా రు. శుక్రవారం సాయంత్రి హైదరాబాద్ చేరుకోనున్న రాహుల్, అదేరోజు సాయంత్రం హన్మకొండలో జరిగే రైతు సభలో ప్రసంగిస్తారు. రైతులకు అండగా నిలవడం, కెసిఆర్ పాలనను, బిజెపిలను ఎండగట్టడం లక్ష్యంగా



రాహుల్ పర్యటన ఖరారు చేశారు. సభ ప్రధాన అజెండా వ్యవసాయ రంగం, రైతుల సమస్యల కావడంతో కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని టీఆర్ఎస్ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను రాహుల్‌గాంధీ స్పష్టంగా వివరిస్తారని పార్టీ వర్గాలు చెబుతు న్నాయి. రైతాంగ సంక్షేమంపై 'వరంగల్ డిక్లరేషన్'ను రాహుల్‌గాంధీ ప్రకటిస్తారని టీపీసీసీ ఇప్పటికే ప్రకటించింది. - మిగతా 5లో

# ధాన్యం కొనకుండా బీజేపీ, టీఆర్ఎస్‌ల డ్రామాలు

రైతులకు అండగా ఉండేలా నిర్ణయాలు
వరంగల్ వేదికగా రాహుల్ ప్రకటిస్తారు
నిజాం ఆస్తులను మించిన కేసీఆర్ ఆస్తులు
మీడియాతో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

- రాహుల్ సభకు రైతులంతా తరలిరావాలని పిలుపు
- రాహుల్‌ను విమర్శించే స్థాయి.. అర్హత నీకుందా ?
- ట్విట్టర్ వేదికగా మంత్రి హరీష్‌రావుకు రేవంత్ కౌంటర్
- రైతులను మోసం చేస్తున్న టీఆర్ఎస్, బీజేపీ
- వరంగల్ సభలో రెండు పార్టీల తీరును ఎండగడతాం: ఉత్తమ్



**హైదరాబాద్,మే5 :** తెలంగాణలో రైతులను మోసం చేసేందుకు టిఆర్ఎస్, బిజెపిలు రెండూ పోటీ పడుతున్నాయని టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. వడ్లు కొనుగోలు చేయాలని రైతులు అడుగుతుంటే ధర్నాల పేరుతో బీజేపీ, - మిగతా 5లో


# నేటినుంచి ఇంటర్ పరీక్షలు


- ఏర్పాట్లు పూర్తి చేసిన బోర్డు
- పరీక్షరాయనున్న 9.07 లక్షలమంది విద్యార్థులు
- ఇంటర్ సెకండియర్‌లో ఇంప్రూవ్‌మెంట్



**హైదరాబాద్,మే5 :** తెలంగాణలో ఇంటర్ వార్షిక పరీక్షలకు రంగం సిద్ధం అయ్యింది. మే6 శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. హాల్ టిక్కటెలను నేరుగగా వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకునే వెసలుబాటు కల్పించారు. దాదాపు రెండేళ్ల కరోనా విరామం తరవాత ఇప్పుడు విద్యార్థులు మళ్లీ పరీక్షల బాట పట్టారు. కరోనాతో 2020, 2021 సంవత్సరాల్లో ఎస్సెస్సీ పరీక్షలు నిర్వహించలేదు. ప్రస్తుతం - మిగతా 2లో

## ప్రజానాడి



# వ్యవసాయంలో నేడు దేశానికి ఆదర్శంగా తెలంగాణ

## వ్యవసాయంలో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం పెరగాలి
## ఊబర్, ఓలా తరహా సేవలతో విప్లవాత్మక మార్పులు
## ఐటీ, పరిశ్రమల శాఖ ఈ విషయంపై చొరవ తీసుకోవాలి
## రైతువేదికలను సంపూర్ణంగా సద్వినియోగం చేయాలి
## వానాకాలంలో రైతులు పత్తి పెద్దఎత్తున సాగుచేయాలి
## క్యాబినెట్ సబ్‌కమిటీ సమావేశం అభిప్రాయం

హైదరాబాద్,మే5: వ్యవసాయంలో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పెరగాలని మంత్రి కెటిఆర్ అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణలో ఊబర్, ఓలా తరహా సేవలు అందిస్తే అది విప్లవాత్మక మార్పునకు నాందీ అవుతుందన్నారు. సిద్దిపేట జిల్లా ములుగు ఆచార్య కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అధ్యక్షతన వ్యవసాయ రంగంలో అనుసరించాల్సిన విధానాలపై ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ 2వ సమావేశంలో రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, గంగుల కమలాకర్ , వేముల ప్రశాంత్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, ఇంద్రకరణ్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఊబర్, ఓలా కార్లు, బైకులు నడుపుతూ లక్షల మంది ఉపాధి పొందుతున్నారని కెటిఆర్ అన్నారు. వ్యవసాయ రంగంలో ఈ తరహా సేవలు అందుబాటులోకి రావాల్సి ఉందన్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ ఈ విషయంపై - మిగతా 2లో



# అవినీతి పాలన

మొదటిపేజీ తరువాయి..

పార్టీలోకి తీసుకొచ్చేలా పనిచేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. భాజపాకు దేశంలో ఏ పార్టీ సాటికాదని.. దేశంలోని కాంగ్రెస్‌తో సహా అన్ని పార్టీలూ కుటుంబ పార్టీలేనని జేపీ నడ్డా విమర్శించారు. రాష్ట్రంలో పోస్ట్ మాన్ తరహాలో నాయకులు పని చేస్తే సరిపోదని, పార్టీని గ్రామ స్థాయి నుంచి పటిష్టంగా బలోపేతం చేయాలని పార్టీ శ్రేణులకు నడ్డా దిశా నిర్దేశర చేశారు. పార్టీ బలోపేతం కోసం కష్టపడకపోతే ఎలాంటి ఫలితం ఉండదన్నారు. వారంలో ఒకరోజు ఏదైనా ఒక నియోజకవర్గంలో



పర్యటించాలన్నారు. పది పాయింట్స్ ఫార్ములా పెట్టుకుని అందరూ కష్టపడి పార్టీ కోసం పని చేయాలని ఆదేశించారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేందుకు బీజేపీకి మంచి అవకాశం ఉందని, ఇందుకోసం గొప్ప గొప్ప కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన కార్యక్రమాలను అందరూ కలిసికట్టుగా అమలు చేయాలన్నారు. పదాధికారులు బూత్ స్థాయిలో ఎప్పటికప్పుడు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో త్వరలో తాను చేపట్టే పర్యటన సమయానికి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పార్టీలో చేర్చుకునేలా చూడాలని పార్టీ నాయకులకు జేపీ నడ్డా దిశా నిర్దేశం చేశారు. ఎప్పుడు ప్రజల్లోనే ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే వరకూ పోరాటం చేయాలన్నారు. యువ మోర్చా అధ్యక్షులు వివిధ క్రీడలు, యూత్ అసోసియేషన్ ల సభ్యుల వద్దకు వెళ్లి, మాట్లాడాలన్నారు. మహిళా మోర్చా అధ్యక్షురాళ్లు మహిళా సంఘాలతో తరచూ టచ్ లో ఉండాలన్నారు. దళితవాడలను సందర్శించాలని, అక్కడే సగం ప్రజా సమస్యలు తెలుస్తాయన్నారు. గ్రామాలకు వెళ్లిన ప్రతి నేత కనీసం అరగంట పాటు దళిత కాలనీలో ఉండాలని, లేదంటే ఆ పర్యటన వృథానే అవుతుందన్నారు. సీఎం కేసీఆర్ అవినీతి గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై చర్చ పెట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులను రాష్ట్ర ప్రభుత్వం మళ్లిస్తోందని, దీనిపై ప్రజలకు వివరించాలన్నారు. పార్టీలోకి వచ్చే నాయకులను, కార్యకర్తలను ఆహ్వానించాలన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే అందరికీ అవకాశం ఉంటుందని, అధికారంలోకి రాకపోతే ఏం చేయలేమన్నారు. 'నా కంటే బలమైన నేతను పార్టీలోకి తీసుకురావాలి' అని ప్రతి ఒక్క నాయకుడు అనుకోవాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వైఫల్యాలను ఎండగట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం అవినీతిపై ప్రజల్లో చర్చ జరిగేలా చూడాలని పార్టీ నాయకులకు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 14వ తేదీన మహేశ్వరంలో బండి సంజయ్ రెండో విడత పాదయాత్ర ముగింపు సభ ఉంటుంది. దీనికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హాజరుకానుండటంతో భారీగా జన సమీకరణ చేయాలని, పార్టీ పటిష్టత కోసం అందరూ కష్టపడాలని నేతలకు జేపీ నడ్డా సూచించారు. బలమైన నేతలను పార్టీలోకి ఆహ్వానించాలని రాష్ట్ర నేతలకు చెప్పారు. 'కూర్చీ పోతుందని చూడకండి.. మీ విషయం పార్టీ చూసుకుంటుంది' అంటూ భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్ చుగ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, వివేక్ వెంకటస్వామితో పాటు పార్టీ నేతలు డికె అరుణ, లక్ష్మణ్, మురళీధర్ రావు, ధర్మపురి అర్వింద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో నేడు దేశానికి ఆదర్శంగా

# తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

చొరవ తీసుకోవాలన్నారు. వ్యవసాయం లో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, వ్యవసాయ యాంత్రీకరణలో ఉబర్, ఓలా తరహా సేవలు అందస్తే అది విప్లవాత్మక మార్పుకు నాంది అవుతుందన్నారు. కోట్లాదిమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, అందుకే వ్యవసాయ యాంత్రీకరణపై దృష్టి సారించాలన్నారు. రైతువేదికలను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలని, ఐటీ శాఖ సహకారంతో రైతులకు వ్యవసాయంలో మెళకువలు తెలుసుకునేందుకు సాయం అందించాలన్నారు. అయినా వ్యవసాయంలో తెలంగాణ నేడు దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. కేసీఆర్ ఆలోచనలు అన్నీ రంగరించి వ్యవసాయం బలోపేతంచేసి, రైతును రాజుగా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కంట్రోల్ బియ్యం కోసం ఎదురుచూసిన పరిస్థితి నుండి నేడు కేంద్రం తెలంగాణలో ఉత్పత్తి అయిన వరి ధాన్యం కొనుగోలు చేయలేక చేతులెత్తేసే పరిస్థితికి వచ్చిందన్నారు. వ్యవసాయరంగంలో అనుసరించాల్సిన విధానాల రూపకల్పనలో భాగంగా సబ్ కమిటీ అవసరాన్ని బట్టి వివిధ ప్రాంతాలను సందర్శించి పూర్తి అవగాహనతో విధానాలు రూపొందించాలని నిర్ణయించింది. వానాకాలంలో రైతులు పత్తి పెద్ద ఎత్తున సాగు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. పప్పు, నూనెగింజల పంటలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాం. రైతుబంధు అందుకుంటున్న వారిలో 92.5 శాతం మంది ఐదెకరాల లోపు వారే .. 5 నుండి 10 ఎకరాలు ఉన్నవారు ఆరుశాతం వ్యవసాయం గౌరవ ప్రదమైనది, పని చేయడం నామోషీ కాదు అన్న భావన మన యువతలో రావాలి .. ఆ దిశగా కృషిచేయాలి ... విదేశీ యువతకు, మన యువతకు ఉన్న తేడా అదే. వినియోగదారుల కు బలవర్ధకమైన, నాణ్యమైన ఆహారం అందేలా కృషిచేయాల్సిన మనందరి మీద ఉందని కమిటీ అభిప్రాయపడింది. రాష్ట్రంలోని రైతులను వివిధ ప్రాంతాలకు విడతల వారీగా తీసుకువెళ్లి అక్కడి వ్యవసాయ పద్దతులు, విధానాలపై అవగాహన కల్పించాలి. ద్యానపంటల సాగును పెద్దఎత్తున ప్రోత్సహించాలి. ఉాష్ట్రంలో విపక్షాలు రైతుల ప్రయోజనాలను వదిలేసి రాజకీయాలు చేస్తున్నారు.రైతుల శ్రేయస్సు దృష్ట్యా ధాన్యం కొనుగోలుకు నిర్ణయం తీసుకున్నామని అన్నారు. లక్షల ఎకరాలలో ఆలుగడ్డ సాగయితే తెలంగాణ అవసరాలు తీరతాయి .. ఆ దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. వ్యవసాయ శాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారుల ఆలోచనా విధానం మారాలని కెటిఆర్ అన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు అన్నది ఒక్క చైనాలోనే సాధ్యం అయింది .. నాకున్న సమాచారం ప్రకారం అది మరెక్కడా సాధ్యం



కాలేదు. 2022 వరకు మోడీ రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని విఫలమయ్యారు. దేశంలో దాదాపు 60 – 65 శాతం జనాభా వ్యవసాయం , దాని అనుబంధ రంగాల మీద ఆధారపడింది .. కానీ దేశ జీడీపీలో దాని వాటా 15 శాతం దాటడం లేదన్నారు. వ్యవసాయంలో రైతుకు ఆదాయం ఎలా వస్తుందో ఆలోచన చేయాలి .. చైనా, ఇజ్రాయిల్ లలో అవలంబిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని అన్నారు. తెలంగాణలో వరి మళ్లలో చేపలు ఉత్పత్తి చేసే అవకాశం ఉంది .. ఈ దిశగా ప్రయత్నించాలి. వ్యవసాయానికి ఆధునికతను జోడిస్తే యువత ఈ దిశగా మళ్లే అవకాశం ఉందన్నారు. తెలంగాణలో బ్లూ, పింక్, వైట్, ఎల్లో,గ్రీన్ విప్లవాలు విజయవంతమయ్యే అవకాశాలున్నాయి. ఈ తరం, కొత్తతరం ఎందుకో వ్యవసాయానికి దగ్గర కావడం లేదు. పాత, కొత్త అనుభవాలతో ఒక కొత్త విధానం తీసుకురావాలి ..యువతను ఆకర్షించాలి. తెలంగాణ 32 జిల్లాలలో ప్రతి చోటా 25 ఎకరాలలో రైతుశిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి .. కొత్త తరానికి వ్యవసాయాన్ని పరిచయం చేయాలి. ఏడాదికి రెండు సార్లు 10 రోజులపాటు వ్యవసాయ ప్రగతిపై రోజుకొక కార్యక్రమం నిర్వహించాలి .. దీనిపై క్యాలెండర్ తయారుచేయాలి .. రైతు దినోత్సవం నిర్వహించాలన్నారు. శాస్త్రవేత్తలు వడగండ్లు, అకాల వర్షాలను తట్టుకునే వంగడాలను తయారుచేయాలి. ఫసల్ భీమాకు ప్రత్యామ్నాయంగా పంటలు యూనిట్ గా భీమా కంపెనీలతో మాట్లాడి శాస్త్రీయంగా కొత్త విధానం తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ,రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రాజీవ్ శర్మ, ప్రత్యేక కమిషనర్ హన్మంతు, వీసీలు ప్రవీణ్ రావు, నీరజా ప్రభాకర్ , ఉద్యానశాఖ డైరెక్టర్ వెంకట్రామ్ రెడ్డి, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీభాయి, సీడ్స్ ఎండీ కేశవులు, అగ్రోస్ ఎండీ రాములు తదితరులు పాల్గొన్నారు.

# నేటినుంచి ఇంటర్ పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..

ఫస్టియర్, సెకండియర్ విద్యార్థులంతా ఎస్సెస్సీ పరీక్షలు రాయకుండా నే పై తరగతులకు ప్రమోట్ అయ్యారు. ఈ నేపథ్యంలో 70 శాతం సిలబస్‌ను అమలుచేయడమే కాకుండా అధికారులు ప్రశ్నల్లో చాయిస్ శాతాన్ని కూడా గణనీయంగా పెంచారు. మొత్తం 9.07 లక్షల విద్యార్థులు పరీక్షలకు హాజరు కాబోతున్నారు. వీరికోసం రాష్ట్రవ్యాప్తంగా 1,443 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇంటర్ బోర్డు చరిత్రలోనే తొలిసారిగా ఫస్టియర్ పేపర్లకు సెకండియర్‌లో ఇంప్రూవ్‌మెంట్ రాసుకొనే అవకాశం కల్పించారు. దేనిలో ఎక్కువ మార్కులు వస్తే వాటినే పరిగణనలోకి తీసుకుంటారు. ఇది ఈ ఒక్క ఏడాదికే నని అధికారులు స్పష్టంచేశారు. సాధారణంగా ఇంటర్ ఫస్టియర్ పరీక్షల ఫలితాలు వెలువడిన తర్వాత అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో మాత్రమే ఇంప్రూవ్‌మెంట్ రాసుకొనే అవకాశం ఉన్నది. ఆ తర్వాత ఏదైనా పరీక్ష రాస్తే, ఆ పరీక్షల్లో వచ్చిన మార్కులనే లెక్కలోకి తీసుకొంటున్నారు. ఒకవేళ ఫెయిల్ అయితే అంతే. కానీ, ఈసారి మాత్రం ఇంప్రూవ్‌మెంట్‌గా పరిగణించి, ఎక్కువ వచ్చిన మార్కులతో మెమోలు జారీచేస్తారు. గత ఏడాది జరిగిన ఫస్టియర్ పరీక్షల్లో 51 శాతం విద్యార్థులు ఫెయిలయ్యారు. వారికి 35 శాతం మార్కులేసి పాస్‌చేశారు. సెకండియర్ పరీక్షల సమయంలో ఇంప్రూవ్‌మెంట్ రాసుకొనే అవకాశమిస్తామని ప్రకటించిన అధికారులు.. దానిని ఇప్పుడు అమలుచేస్తున్నారు. ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులు మొదటిసారిగా పబ్లిక్ పరీక్షలకు హాజరు కాబోతున్నారు.వికలాంగులకు ఇస్తున్న అరగంట అదనపు సమయాన్ని గంటకు పెంచే అవకాశాలున్నాయి. దివ్యాంగులకు ఇచ్చే అదనపు సమయాన్ని కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వశాఖ గతంలోనే గంటకు పెంచింది. గంట పరీక్ష సమయానికి 20 నిమిషాలకు తగ్గకుండా అదనపు సమయాన్ని ఇవ్వాలని, 3గంటల పరీక్షకు 60 నిమిషాల అదనపు సమయం ఇవ్వాలని మెమో జారీచేసింది. దీనిని పరిగణనలోకి తీసుకొని 3 గంటల ఇంటర్ పరీక్షకు గంట



అదనపు సమయం ఇవ్వాలని పలువురు ఇంటర్‌బోర్డు కార్యదర్శి ఉమర్ జలీల్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇకపోతే పరీక్షలను దృష్టిలో పెట్టుకుని అధికారులు భారీగా ఏర్పాట్లు చేశారు. పోలీస్ బందోబస్తుతో పాటు,కరోనా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు మహబూబాబాద్ జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఈ నెల 6న ప్రారంభమె 24న పరీక్షలు ముగియ నున్నాయి. మహబూబాబాద్ జిల్లాలో పరీక్షల నిర్వహణకు జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 8గంటల నుంచి పరీక్ష కేంద్రాలోకి అనుమతించి 8:45గంటలకు విద్యార్థులకు వారికి కేటాయించిన సీట్లలో కూర్చోని విద్యార్థులకిచ్చిన ఓఎంఆర్‌షీట్‌లో బార్‌కోడ్‌ల సంతకాలు పూర్తి చేసేలా అధికారులు చర్యలు చేపట్టారు. 9గంటలకే పరీక్షలు ప్రారంభం కానుండడంతో నిర్ణీత సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైన విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబోరని ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా 11644 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా 19 సెంటర్లను ఏర్పాటు చేశారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం కలిపి మొత్తంగా 11,644 మంది విద్యార్థులు పరీక్షలకు హజరుకానున్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. 19 మంది చీఫ్ సూపరిండెంట్లు, డెవలప్‌మెంట్ ఆఫీసర్లతో పాటు 465 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించనున్నారు. నలుగురు కష్టోడియన్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం, రెండు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా టోల్ ఫ్రీ నెంబర్ 18005999333ను సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు. కమిటీల పర్యవేక్షణలో పరీక్షలు జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు హైపర్ కమిటీ పర్యవేక్షణలో జరుగనున్నాయి. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా ఉన్న ఈ కమిటీలో సూపరిండెంట్ ఆఫ్ పోలీస్, రీజనల్‌జాయింట్ డైరెక్టర్, డీఐఈవో, సీనియర్ ప్రిన్సిపల్ సభ్యులుగా ఉంటారు. డిప్యూటీ తహసీల్దార్, ఏఎస్ఐ, జూనియర్ లెక్చరర్‌లతో కూడిన ఒక ఫ్లయింగ్ స్కాడ్, ఇద్దరు సభ్యులతో కూడిన సిట్టింగ్ స్కాడ్, డీఐఈవో షేక్ అహ్మద్, జి.శంకర్, ఎన్.శ్రీకాంత్‌రెడ్డిలతో జిల్లా పరీక్ష సంఘం స్క్వాడ్‌లు పర్యవేక్షించనున్నారు.

# ఆదిలాబాద్ కేంద్రంగా భారీ ఉగ్రకుట్ర

మొదటిపేజీ తరువాయి..

మూడు కంటైనర్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ముమ్మురం చేశారు. ఈ ఘటనపై హరియాణా సీఎం స్పందించారు. నిందితులు హరియాణా మీదుగా పేలుడు పదార్థాలను తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారని తెలిపారు. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నారని మనోహర్ లాల్ ఖట్టర్ చెప్పారు. ఇకపోతే మణిపూర్‌లో ఓ బాంబు పేలుడు కలకలం రేపింది. అయితే ఈ పేలుడు వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఇంఫాల్ వెస్ట్ సిటీలో సచితా కార్ హౌస్ అనే దుకాణం ఎదుట గురువారం తెల్లవారుజామున 3:30 గంటలకు బాంబు పేలుడు సంభవించినట్లు పోలీసులు తెలిపారు. పేలుడు ధాటికి షాప్‌లోని కొన్ని సామాన్లు, షాపు దగ్గర పార్క్ చేసి ఉన్న కారు ముందు భాగం ధ్వంసమయ్యాయి. బాంబ్ స్క్వాడ్‌తో పాటు మణిపూర్ ఫోరెన్సిక్ డిపార్ట్‌మెంట్ నిపుణుల బృందం పేలుడు జరిగిన ప్రదేశానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు. మరోవైపు, గుజరాత్‌లో అక్రమంగా ఆయుధాలను సరఫరా చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారి దగ్గర నుంచి సుమారు 30 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు.

## మా ప్రశ్నలకు సమాధానం చెప్పాకే అడుగు పెట్టండి

### బయ్యారం ఉక్కు, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, కాళేశ్వరం జాతీయహోదా

- వీటి సంగతి తేల్చాలంటూ బీజేపీకి బాల్క సుమన్ ప్రశ్నలు
- రాహుల్ చేతకాని తనం వల్లే బీజేపీ గెలుస్తోందని వ్యాఖ్య
- రైతాంగాన్ని రక్త కన్నీరు పెట్టించిన కాంగ్రెస్
- పదేళ్ల యూపిఎ పాలనలో రైతన్నలకు అరిగోస
- తెలంగాణ ఏర్పడ్డ తరవాతనే రైతులకు మంచిరోజులు
- రైతు సంఘర్షణ సభలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో చేపట్టాలి
- రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాసిన నిరంజన్ రెడ్డి

హైదరాబాద్,మే5: తెలంగాణ పర్యటనకు వస్తున్న రాహుల్, జేపీ నడ్డా తమ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిందేనని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ డిమాండ్ చేశారు. విభజన చట్టం హామీలపై బీజేపీ వైఖరి చెప్పిన తర్వాతే నడ్డా తెలంగాణలో అడుగు పెట్టాలన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎప్పుడిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఐటీఐఆర్‌పై కూడా స్పందించాలన్నారు. టీఆర్ఎస్ ఎల్పీలో బాల్క సుమన్ మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీ చేతకాని తనమే బీజేపీని గెలిపిస్తోందని సుమన్ అన్నారు. బీజేపీని గెలిపిస్తున్న నాయకుడిగా రాహుల్ మారారని విమర్శించారు. రాజకీయాల నుంచి రిటైర్ అవుతాడా..? బీజేపీపై పోరాటంలో ఫైటర్‌గా మారుతాడో.. రాహుల్ తేల్చుకోవాలని సూచించారు. బీజేపీ ఎన్ని దారుణాలకు పాల్పడినా.. పోరాటం చేయాల్సిన చోట రాహుల్ చేయడం లేదన్నారు. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలపై రాహుల్ ఎందుకు పోరాటం చేయట్లేదని ప్రశ్నించారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చింది కానీ.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి ఈ దేశానికి విముక్తి రావాల్సి ఉందని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. ఏడు దశాబ్దాల విలువైన కాలాన్ని ఈ రెండు పార్టీలు వృథా చేశాయని ధ్వజమెత్తారు. దేశంతో పాటు రాష్ట్రాల అభివృద్ధికి ఈ రెండు పార్టీలు ఆటంకంగా మారాయని సుమన్ నిప్పులు చెరిగారు. తెలంగాణ పర్యటనకు రెండు జాతీయ పార్టీల నాయకులు వస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల జాతీయ నాయకులు తెలంగాణకు మేలు చేయడానికి రావడం లేదు.. దండయాత్రకే వస్తున్నారని ప్రజలు భావిస్తున్నారని సుమన్ పేర్కొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నిర్లక్ష్యమే కారణమన్నారు. 2000లో బీజేపీ మూడు రాష్ట్రాలు ఇచ్చినప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని కూడా ఏర్పాటు చేసి ఉంటే ఇన్ని బలి దానాలు జరగకపోయేవని గుర్తు చేశారు. 2004లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒప్పుకున్న ప్పటికీ, నిర్లక్ష్యంగా వ్యవహరించి, వేలాది మంది చావులకు కారణమైందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక విభజన చట్టం హామీలు అమలు చేయడంలో బీజేపీని నిలదీయడంలో కాంగ్రెస్ విఫల మైందన్నారు. కేంద్రం దున్నపోతు ప్రభుత్వం అయితే.. దాని మీద ఈగ వాలకుండా చేస్తున్నది కాంగ్రెస్ పార్టీనే అని సుమన్ విమర్శించారు. ఉస్మానియా యూనివర్సిటీలో రాజకీయ కార్యకలాపాలు రాహుల్ గాంధీ వస్తున్నారని నిషేధించలేదని బాల్క సుమన్ పేర్కొన్నారు. జూన్ 2021 లోనే ఓయూలో రాజకీయ కార్యకలాపాలను నిషేధించారని గుర్తు చేశారు. యూనివర్సిటీల్లో రాజకీయ కార్యకలాపాల నిషేధాన్ని హైకోర్టు కూడా సమర్థించిందని తెలిపారు. ఉస్మానియా వీసీ బీసీ వర్గాలకు చెందిన వారు కనుకే కాంగ్రెస్ నేతలు ఆయనకు చీర గాజులు పంపారు. ఇది దారుణమని సుమన్ అన్నారు. రేవంత్ రెడ్డి, జగ్గారెడ్డి పిచ్చిపిచ్చిగా వ్యవహరిస్తే చీల్చి చెండాడుతామని బాల్క సుమన్ హెచ్చరించారు. ప్రజలే వారికి తగిన సమాధానం చెప్తారని స్పష్టం చేశారు. రేవంత్, జగ్గారెడ్డిల అగ్రవర్ణ భావజాలాన్ని బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు గమనించాలని సూచించారు. రైతాంగాన్ని రక్త కన్నీరు పెట్టించిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణ అన్నదాత ఎన్నటికీ క్షమించడని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. వరిధాన్యం కొనుగోలు పై మోడీ సర్కారు మోసానికి వ్యతిరేకంగా తెలంగాణ రైతులు ఆందోళనకు దిగినప్పుడు కాంగ్రెస్ నాయకులు ఎక్కడ పడుకున్నారని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. రైతు సంఘర్షణ పేరిట వరంగల్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించబోయే సభపై మంత్రి నిప్పులు చెరిగారు. యూపీఏ పదేండ్ల పాలనలో ఎక్కడా చూసినా రైతన్నల మరణ మృదంగ విషాదమే కాదా? అని ప్రశ్నించారు. దశాబ్దాల పాటు నాటి కాంగ్రెస్ పార్టీ పాలన పాప ఫలితం వల్లే వ్యవసాయరంగం దయనీయమైన స్థితికి చేరుకుందన్నారు. ఈ నేపథ్యంలో రైతు సంఘర్షణ సభకు వస్తున్న రాహుల్ గాంధీకి నిరంజన్ రెడ్డి బహిరంగం లేఖ రాశారు. కాంగ్రెస్ పార్టీ అంతులేని వైఫల్యాల చరిత్రను ఒక్క లేఖలోనో.. ఒక్క మాటలోనో చెప్పడం సాధ్యం కాదని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. యూపీఏ పదేండ్ల పాలనలో ఎక్కడచూసినా రైతన్నల మరణమృదంగ విషాదమే కాదా? ఎన్సీఆర్‌బీ లెక్కల ప్రకారమే 1,58,117 మంది రైతులు అప్పుల పాలై, ఆత్మహత్యలు చేసుకున్న విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు.తెలంగాణ ఆవిర్భావానికి ముందు పదేండ్ల కాంగ్రెస్ పరిపాలనలో తెలంగాణ రైతాంగానికి ఒరిగింది శూన్యమని మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. నిలకడలేని కరెంట్, అర్ధరాత్రి కరెంట్‌తో అనేక మంది పాముకాటుకు, విద్యుత్‌షాక్‌లకు గురై వేలమంది మరణించింది నిజం కాదా? పండించిన పంటను కొనమని, బకాయిలు అడిగిన ఎర్రజొన్న రైతులను కాల్చి చంపిన కర్కశ పాలన కాంగ్రెస్‌ది కాదా? నాడు రైతులపైన తుపాకి తూటాలు పేల్చిన మీరు ఇయ్యాల రైతు సభలు పెడ్తరా?? ప్రభుత్వ భూములు పంచాలని, పేదలకు ఇంటి జాగాలు పంచాలని డిమాండ్ చేస్తూ జరిగిన ముదిగొండ ధర్నా మీద కాల్పులు జరిపి ఏడుగురి ప్రాణాలు బలిగొన్నది కాంగ్రెస్ పార్టీ కాదా? బుల్లెట్లు కురిపించి రైతులను పొట్టన పెట్టుకున్న పాపానికి, ముందు క్షమాపణలు చెప్పండని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాలను ఆపాలని నీచమైన రాజకీయాలు చేసిన కాంగ్రెస్ నాయకులను పక్కన పెట్టుకుని రైతుల గురించి మాట్లాడుతారా అని నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ అనుకూల పథకాలను ఇతర రాష్ట్రాల్లో అమలు చేయాలని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో అమలు చేస్తామని సభలు ఎందుకు పెట్టరు? వ్యవసాయం మీద, రైతుల కష్టాల మీద రాహుల్ గాంధీకి ఉన్న అవగాహన ఏంటి? రాహుల్ గాంధీ వ్యవసాయం గురించి మాట్లాడటం అంటే అదొక వింత కాదా? అని ప్రశ్నించారు. 8 ఏండ్ల అన్యాయాలను కేవలం ఎనిమిదేండ్ల పాలనలో తుడిచేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. వ్యవసాయ రంగానికి సాగునీరు, రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంట్ లాంటి పథకాలకు ఈ ఎనిమిదేండ్లలో రూ. 3 లక్షల 80 వేల కోట్లు ఖర్చు చేసిన ఘనత టీఆర్ఎస్ సర్కార్‌ది అని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. వేల మెగావాట్ల యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని ఆపాలని మీ కాంగ్రెస్ నాయకులు కేంద్రానికి లేఖలు రాస్తూ రైతు ద్రోహానికి పాల్పడుతున్నారు. భవిష్యత్‌లో రైతులకు కరెంట్ కష్టమే రానివ్వకుండా.. తాము యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ చేపడుతుంటే.. అధికారంలో వస్తే దాన్ని మూసేస్తామని మీ పార్టీ పార్లమెంట్ సభ్యులు ప్రకటనలు చేస్తున్నారు.. దీనికి మీరేం సమాధానం చెబుతారని రాహుల్‌ను నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు.



జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో గంగమ్మ జాతర మరియు బోనాలలో భాగంగా గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత. పాల్గొన్నఎంపీటీసీ సునిత లక్ష్మణ్, మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం, గ్రామ శాఖ అధ్యక్షుడు నగేష్, సత్తి రెడ్డి, జనార్దన్, గంగారాం, మరియు గంగపుత్ర సభ్యులు




జగిత్యాల పావని కంటి ఆసుపత్రిలో ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గ, జిల్లాకు చెందిన 19 మంది నిరుపేదలకు ఉచిత నేత్ర శస్త్ర చికిత్సలు నిర్వహించి, ఉచితంగా మందులు, కంటి అద్దాలు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే, డా. సంజయ్ కుమార్. డాక్టర్‌కు, ఆసుపత్రి సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపిన పేషెంట్లు, వారి బంధువులు.

## జర్నలిస్ట్ తండ్రిని పరామర్శించిన ఆరెపల్లి

**మానకొండూర్ మే 05 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ



విలేకరి తాళ్ల పెల్లి సాగర్ తండ్రి పోచయ్య అనారోగ్యంతో కరీంనగర్ లోని "సన్ షైన్" ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మరియు మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంబించిన ఎమ్మెల్యే, జడ్పీ చైర్పర్సన్

**జగిత్యాల రూరల్ మే 05 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండలం గుల్లపెట్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అనంతరం 170 లక్షలతో నిర్మాణంలో ఉన్న గుల్ల పేట చెక్ డ్యామ్ ను పరిశీలించిన ఎమ్మెల్యే జడ్పీ చైర్పర్సన్. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, పాక్స్ చైర్మన్ సందీప్ రావు, రైతుబంధు మండల కన్వీనర్ నక్క రవీందర్ రెడ్డి, ఎంపీటీసి సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజీ రెడ్డి పాక్స్ డైరెక్టర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘర్షణ సభను విజయవంతం చేయండి

- అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వైద్యుల అంజన్ కుమార్

**వెల్గటూర్ మే 05 (ప్రజామంటలు):** మే 06 తేదీన రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా



వరంగల్ లో ఏర్పాటు చేసిన రైతు సంఘర్షణ సభ పోస్టర్ ను జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జి వైద్యుల అంజన్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... రైతు సంఘర్షణ సభకు రైతులు పెద్ద ఎత్తున హాజరై సభ ను విజయవంతం చేయాలని కోరారు. అలాగే రైతు సంఘర్షణ సభ కరపత్రాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, శ్రీకాంత్ రావు, కాంపెల్లి రాజేశం, పాలకుర్తి సాయి వినీత్ పాల్గొన్నారు.

## అందరి చూపులు వరంగల్ సంఘర్షణ సభ వైపే

**మల్యాల మే 05 (ప్రజామంటలు):** పోరుగల్లు వరంగల్ గడ్డమీద నేడు జరిగే రైతు సంఘర్షణ సభ విజయవంతం చేయాలని గురువారం మల్యాల మండల ఎన్ఎస్యూఐ అధ్యక్షులు సంత నిరంజన్ రెడ్డి ఓ ప్రకటనలో కోరారు. ఆయన మాట్లాడుతూ.... అందరి చూపు వరంగల్ లో జరిగే బహిరంగ సభ పైన ఉందని అన్నారు. మల్యాల మండలం నుండి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ అభిమానులు, రైతులు, రైతు సంఘాల నాయకులు భారీ సంఖ్యలో గ్రామాల నుండి విచ్చేసి ఈ రైతు సంఘర్షణ సభను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.






# విద్యుత్ రంగంలో 'తెలంగాణ' దేశానికే తలమానికం

### ట్రాన్స్ కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్ రావు

**జగిత్యాల మే 05 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలకు 24గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తూ రాష్ట్ర ప్రగతికి మూలస్తంభం గా విద్యుత్ రంగం నిలిచిందని, దీనికి ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టి, ఈ రంగంపై ప్రత్యేక శ్రద్ధ మరియు ఉద్యోగుల సమిష్టి కృషి కారణమని ట్రాన్స్కో సిఎండీ దేవులపల్లి ప్రభాకర్ రావు అన్నారు. బుధవారం రాత్రి జగిత్యాలలో పవర్ డిప్లొమా ఇంజినీర్ల సంఘ భవన ప్రారంభోత్సవానికి విచ్చేసిన సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన సుమారు 800మంది డిప్లొమా ఇంజినీర్లను ఉద్దేశించి ప్రసంగించారు.

తెలంగాణ ఏర్పాటు అయ్యేనాటికి తీవ్ర సంక్షోభంలో ఉన్న విద్యుత్ పరిశ్రమను కేవలం 6నెలల్లో గాడిన పెట్టామని, వ్యవసాయ రంగానికి ఏడాదిన్నరలోపు 9గంటల సరఫరా, జనవరి,1,2018నుండి 24గంటల విద్యుత్ అందిస్తున్నామని, దేశంలో ఏ రాష్ట్రంలో ఈ సదుపాయం లేదని, తెలంగాణాలో సాధ్యం చేసి చూపించామని అన్నారు. విస్తృతంగా నెట్వర్క్ అభివృద్ధి చేసి 2014 నాటికి 7778మెగావాట్ల స్థాపిత సామర్థ్యము నేడు 17228 మెగావాట్లకు పెంచగలిగామని, 74మెగావాట్ల సోలార్ ఎనర్జీ ని 4512మెగావాట్లకు తెచ్చామని, ఇంతటి పురోగతి దేశంలో ఏ ఇతర రాష్ట్రంలో లేదని చెప్పారు. రాష్టంలో 1.11 కోట్లు ఉన్న వినియోగదారుల సంఖ్య 1.71 కోట్లకు చేరిందని, ఎడు న్నరేళ్లలో 58% పెరుగుదల అనూహ్యమని చెప్పారు. సగటు విద్యుత్ వినియోగంలో మన రాష్ట్రం నెంబర్ 1 అని 1196 యూనిట్ల నుండి 2012 కు చేరి 68% పెరుగుదల నమోదుకావడం అద్భుతం అన్నారు. మన రాష్టంలో అందిస్తున్న స్థిరమైన, నాణ్యమైన కరెంటును చూసి పారిశ్రామిక వేత్తలు వేలకోట్ల రూపాయల పెట్టుబడులు పెడుతున్నారని, ఇది వేగవంతమైన అభివృద్ధికి మంచి సంకేతమని అన్నారు. పీఆర్సి గురించి ఉద్యోగులు చింతించవద్దని, ఆర్థిక స్టితిగతులు చక్కబడగానే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అసాధ్యం అనే సమస్య ఉండదని, అది కొద్ది కాలంపాటు ఉండవచ్చని, తదుపరి సానుకూల ఫలితాలు ఉంటాయని భరోసా కల్పించారు. ఇదే కార్యక్రమంలో విశిష్ట అతిథిగా విచ్చేసిన



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని ఉద్దేశించి మాట్లాడుతూ ఆలిండియా టాపర్ మన సంస్థ ఉద్యోగి కుటుంబంలో జన్మించడం విద్యుత్ సంస్థకు గర్వకారణమని, అతని తల్లిదండ్రులు మనోహర్, జ్యోతి లు అదృష్ట వంతులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన డిస్కామ్ సిఎండీలు ఏ. గోపాలరావు, జి.రఘుమారెడ్డి లు మాట్లాడుతూ.... ఆర్థిక లోటును భర్తీ చేసుకొనుటకు అంతర్గత సామర్థ్యాలను పెంపొందించుకోవాలని, 4500 కోట్ల లక్ష్యం ఏడాదిలోపు సాధించాలని, అందుకు కఠోర పరిశ్రమ చేయాలని ఇంజినీర్లకు దిశానిర్దేశం చేశారు.

భద్రాద్రి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ క్రమశిక్షణ, కఠోర శ్రమ, లక్ష్యం పట్ల గురి మూడూ ఉంటే ఎవరికైనా సివిల్స్ సాధించడం సులభమని, అందుకు విద్యుత్ కుటుంబాల నుండి వచ్చే విద్యార్థులకు ప్రోత్సాహం అందించండి అని తల్లిదండ్రు లకు ఉద్బోధించారు. పవర్ డిప్లొమా ఇంజినీర్ల రాష్ట్ర సెక్రటరీ జనరల్ పి.బీసీరెడ్డి మాట్లాడుతూ మాకు బాధ్యతలు మొదటగా భావిస్తామని, హక్కుల పోరాటం తర్వాత అని సంస్థల యాజమాన్యాలు నిర్దేశించే లక్ష్యాలను సాధిస్తామని, అందుకు మరింత శ్రమించి పేరు తెస్తామని సిఎండీ లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, సలహాదారు గోవర్ధన్ రెడ్డి, కంపనీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, కార్యదర్శి సుబ్రహ్మణ్యేశ్వర్ రావు, జగిత్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వరున్ కుమార్, మనోహర్, నాయకులు జవహర్, సుందర్, శ్రీధర్, అమరేందర్, అశోక్, రహీం, మరియు డైరెక్టర్లు, సిజీఎంలు, ఎస్ఈ లు, డీఈలు, వివిధ జిల్లాల ఏడీఈలు ఏఈలు, సబ్-ఇంజినీర్లు పాల్గొన్నారు.

## రాహుల్ సభకు జనగామ నియోజకవర్గం నుండి 35 వేల మంది

**జనగామ మే 5 (ప్రజామంటలు):** రాహుల్ గాంధీ సభ కోసం పొన్నాల లక్ష్మయ్య నాయకత్వంలో రైతు సంఘర్షణ సభకు జనగామ నియోజకవర్గం నుంచి 35 వేయిల మొత్తం 277 బూతు ఉండగా ప్రతి బూతు నుంచి 100కి తక్కువ కాకుండా 30,000 మంది వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర



మందిని తరలిస్తామని జనగామ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు తెలిపారు. జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ అధ్యక్షత ఏర్పాటు చేసిన పత్రిక సమావేశానికి టిపిసిసి కార్యదర్శి జనగామ నియోజకవర్గ డిజిటల్ సభ్యత్వాల కోఆర్డినేటర్ కోట్ల శ్రీనివాస్ జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధర్మ సంతోష్ రెడ్డి, జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగాజి, జిల్లా నాయకులు ఉడత రవి యాదవ్, ఒబిసి సెల్ జనగామ జిల్లా చైర్మన్ లొక్కుంట్ల ప్రవీణ్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 6న వరంగల్ లో జరగబోయే రైతు సంఘర్షణ సభ కోసం జనగామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రిపరేషన్ మీటింగ్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఉమ్మడి వరంగల్‌లో జరిగే సభ కావడం వరంగల్‌కు జనగామకు అవినాభావ సంబంధం ఉందని పొన్నాల లక్ష్మయ్య గత వారం రోజుల నుంచి రాహుల్ గాంధీ సభ కోసం వరంగల్ లో ఉంటూ సభ ప్రాంగణాన్ని పర్యవేక్షిస్తున్నారని అన్నారు. జనగామ నియోజకవర్గ లో ప్రభుత్వం రైతుల మీద కుటిల రాజకీయాలు చేస్తుందని, రైతుల ఆత్మగౌరవం కోసం చేస్తున్న సభ అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో వేలామంది రైతులు చనిపోయారని, ఇక ముందు అలా జరగకుండా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, జనగామ మండల అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డి, ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చందన రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు జక్కుల వేణుమాధవ్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎక్బాల్, జనగామ ఒబిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కర్రె రాజశేఖర్, చేర్యాల పిఎసిఎస్ డైరెక్టర్ కొమ్ము రవి, జనగామ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజిద్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, జనగామ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు యాసీన్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ ఫయాజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సౌద మహేష్, అజం, బత్తిని నిఖిల్, ఎదునూరి కృష్ణ, పులిగిల్లా శివ యాదవ్, బెజడి హరీష్, పాముకుంట్ల సందీప్, గుగులోత్ శ్రీను పాల్గొన్నారు.

## బాల సంస్కార సాధన శిబిరం విద్యార్థుల వికాసానికి దోహదం

**కరీంనగర్ మే 05 (ప్రజామంటలు):** వేసవి సెలవులు సద్వినియోగ పరిచే ఉద్దేశంతో సేవ భారతి ఆధ్వర్యంలో కరీంనగర్ లో నిర్వహిస్తున్న బాల సంస్కార సాధన శిబిరం విద్యార్థినీ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో



దోహదపడుతుందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జిల్లా సంచాలకులు డాక్టర్ రమణాచారి, సహాయ సంచాలకులు ఎలగందుల సత్యనారాయణ తెలిపారు. సేవా భారతి ఆధ్వర్యంలో నేటి నుండి పది రోజుల పాటు జరిగే బాల సంస్కార సాధన శిబిర శిక్షణా తరగతులనుగురువారం కరీంనగర్లోని కేశవ నిలయంలో ప్రారంభించారు. ఇట్టి ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ బాల సంస్కార సాధన శిబిరం లో శిక్షణా తరగతులు హాజరయ్యే విద్యార్థులకు సంస్కృతి, సాంప్రదాయాలు, కళా నైపుణ్యం, క్రీడలు, పాటలు, వేద గణితం, సంస్కృతం, చిత్రలేఖనం ,భజనలు ,నిత్య ప్రార్థనా శ్లోకాలు , భారతదేశ చరిత్రతో పాటు విభిన్న అంశాలపైన అవగాహన పెంపొందించడానికి సేవ భారతి ఏర్పాటుచేసిన శిక్షణ తరగతులు ఎంతో దోహద పడతాయన్నారు. విద్యార్థినీ విద్యార్థుల ప్రావీణ్యాన్ని, వ్యక్తిత్వాన్ని మెరుగుపరచడానికి దోహదపడే ఈ శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణా శిబిరం లో పాల్గొనే పిల్లల లో దేశభక్తి, జాతీయ భావం ఇనుమడింప చేయడానికి తగిన ప్రయత్నం జరుగుతుందని ,దేశ సేవా ప్రముఖులు, స్వాతంత్ర సమరయోధులు, భారతీయ తత్వవేత్తలు, శాస్త్రజ్ఞుల జీవిత చరిత్రల తో పాటు నైపుణ్య విలువలను తెలుసుకునే అవకాశం ఉంటుందని వారు ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో సేవాభారతి ప్రముఖులు, యోగా గురువులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



వరంగల్‌లో నిర్వహించే రాహుల్ గాంధీ రైతు సంఘర్షణ సభకు అధిక సంఖ్యలో రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు తరలి రావాలని కోరిన ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి బక్క శీను



## దోనూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ధర్మపురి మే 05 (ప్రజామంటలు):** ఐకేపీ ఆధ్వర్యంలో దోనూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ఎంపీపీ చిట్టిబాబు, జడ్పిటిసి అరుణ, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సౌళ్ళ భీమయ్య, వైస్ ఎంపీపీ మైపాల్ రెడ్డి సర్పంచ్ సువర్ణ, ఎంపిటిసి సత్యవతి, ఉప సర్పంచ్ మధుకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు మరియు మహిళలు గ్రామ పంచాయతీ సెక్రటరి, ఏఈవో, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

## చౌలమద్ది క్రికెట్ టీమ్‌కు సన్మానం

**మెట్‌పల్లి మే 05 (ప్రజామంటలు):** కథలపూర్ మండలం గంభీపూర్ లో డివిజన్ స్థాయి క్రికెట్ లో 42 టీం లకు పోటీలు జరుగగా గెలుపొందిన టీం చౌలమద్ది సభ్యులను గ్రామ పంచాయతి ఆఫీస్ లో తుల గంగమ్మ ట్రస్ట్ ద్వారా ఘనంగా



సన్మానించారు. ట్రస్ట్ చైర్మన్ తుల రాజేందర్, సర్పంచ్ లింగారెడ్డి మాట్లాడుతూ మన గ్రామం ఇప్పటి పోటీ కాలంలోఅన్ని రంగాలలో ముందుండాలని మున్ముందు ఎన్నో విజయాలు సాధించాలని అలాగే గెలుపొందిన టీం సభ్యులందరిని ఉత్తమ బ్యాట్ మెన్ ఉపసర్పంచ్ పి. వెంకటేష్ ను శాలువలతో సన్మానించి టీం కు ట్రస్ట్ తరపున క్రికెట్ కిట్ అందిస్తామని తెలిపారు. మహేష్, రాములు, రాజాం నర్సింగ్, లక్మిరాజం గ్రామస్థులు పాల్గొన్నారు.




జనగామలో వివాహ దినోత్సవ సందర్భంగా జనగామ రైల్వే స్టేషన్ వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఘనంగా పెళ్లిరోజు వేడుకలు జరుపుకున్న అనంతుల చైతన్య, నవీన్ రెడ్డి.

### పార్టీలకు అతీతంగా నేరుగా లబ్దిదారుల

## ఇంటింటికి కళ్యాణలక్ష్మి చెక్కులు

**చొప్పదండి మే 05 (ప్రజామంటలు):** చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో లబ్దిదారుల ఇంటింటికి తిరుగుతూ 20 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మాట్లాడుతూ.... అన్ని వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం



ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. భారతదేశంలో ఆడబిడ్డల పెళ్లిళ్ల కొరకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాన్ని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏకైక ప్రభుత్వం తెలంగాణ అని అన్నారు. పార్టీలకు అతీతంగా కల్యాణ లక్ష్మి డబ్బులు ఇస్తున్నామని అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

## వరంగల్ సంఘర్షణ సభకు రైతులందరూ కదలి రావాలి

**కరీంనగర్ మే 05 (ప్రజామంటలు):** వరంగల్ లో తలపెట్టిన రైతు సంఘర్షణ సభకి రైతుల పక్షాన పోరాటానికి కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ వరంగల్ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణానికి సాయంత్రం 6 గంటలకు వస్తున్నారు కాబట్టి రైతులందరూ కదలి వచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కి కనువిప్పు కలిగేలా సభను విజయవంతం చేయాలని పులి ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. బంగారు



తెలంగాణలో రైతుల బతుకు బక్కచిక్కిన బజార్ బతుకులా మారిందని తెలంగాణ రైతాంగం బతుకులు మార్చడానికి కాంగ్రెస్ పార్టీ కంకణం కట్టుకుందని దానికి తోడుగా తెలంగాణ రైతాంగానికి మంచి రోజులు రావాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని పనితీరును ఎండగట్టడానికి కాంగ్రెస్ పార్టీ మాత్రమే రైతన్న గొంతుకగా గళం విప్పుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్ర సాధనకి కాంగ్రెస్ పార్టీ పాటుపడితే ఉద్యమం ముసుగులో తెరాస ప్రభుత్వం ప్రజలను నమ్మించి అధికారంలోకి రావడమే కాకుండా తెలంగాణ రైతాంగాన్ని వంద సంవత్సరాలు వెనక్కు నెట్టి తెలంగాణ లో కుటుంబ పాలనకు తెర తీసింది అని, అదేవిధంగా కేంద్రంలో లో నల్లధనం బయటికి తీసుకు వస్తానని మాట ఇచ్చి ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటినీ కూడా తుంగలో తొక్కి ప్రైవేట్ సంస్థల కి అమ్ముతున్న బిజెపి ప్రభుత్వం రాబోయే రోజుల్లో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

జనగామ జిల్లాలోని న్యాయవాదులకు ఉచిత వైద్య పరీక్షలు చేస్తిన ప్రముఖ డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి.



# తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ సెగ

తెలంగాణ రాజకీయ టూరిస్ట్ స్పాట్‌గా మారిందన్న ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు అక్షరాల నిజం. తెలంగాణనే కాదు..ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు రాజకీయవేడి అందుకుంది. తెలంగాణలో మరో ఏడాదికిముందే ఎన్నికల హడావిడి సాగుతోంది. ఎపిలో మరో రెండేళ్లకు ముందే అక్కడ కూడా రాజకీయ సెగలు పుట్టిస్తు న్నారు. మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ హడావిడి మొదలయ్యింది. తెలంగాణలో ఇప్పటికే బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు తోడు వైఎస్ షర్మిల పాదయాత్రాల్లో పరుగుతీస్తున్నారు. బిఎస్పిలో చేరిన మాజీ ఐపిఎస్ ప్రవీణ్ కుమార్ కూడా రంగంలో ఉన్నారు. ఈ క్రమంలో బిజెపి అధ్యక్షుడు నడ్డా కూడా హైదరాబాద్‌కు వస్తున్నారు. బండి సంజయ్ పాదయాత్రలో ఆయన పాల్గొంటారు. ఇకపోతే కాంగ్రెస్ అగ్రనేత రాహుగాంధీ కూడా రెండ్రోజుల పర్యటనకు తెలుంగాణకు వస్తున్నారు. శుక్రవారం వరంగల్ సభతో పాటు, శనివారం నగరంలో జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇప్పటికే సన్నాహక సభలతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం ఉరకలెత్తించింది. మరోవైపు భట్టి విక్రమార్క సొంత జిల్లాలో పాదయాత్రతో ప్రజల దగ్గరకు వెళ్లారు. అలాగే నేతలు కూడా అంతా విభేదాలు మరచి ముందుకు సాగుతున్నారు. రాహుల్ వచ్చిపోయాక కాంగ్రెస్‌లో ఐక్యత ఎంతవరకు అన్నది ముమ్ముందు తేలనుంది. ఎందుకంటే పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డిని సీట్లో కూర్చోకుండానే పొగబెట్టారు. అయన కాళ్లకు ఎక్కడిక్కడ బంధాలు వేస్తున్నారు. ఇక బిజెపి నుంచి హోం మంత్రి అమిత్ షా కూడా తెలంగాణకు రానున్నట్లు సమాచారం. మండుటెండల్లో వీరంతా రాజకీయ యాత్ర లతో బిజీగా గడపనున్నారు. ఎన్నికలకు ఇంకా దాదాపు రెండేళ్ల వ్యవధి ఉండగానే ఆంధ్రాలో అధికార, విపక్షాలు ఎన్నికల హడావుడి చేసేస్తున్నాయి, విపక్షాలను చిత్తు చేయాలని అధికార పక్షాలు, అధికార పక్షంలోకి రావాలని విపక్షాలు తొందర పడుతున్నాయి. తెలంగాణలో ప్రతిపక్షాలు కోలుకోకముందే ప్రజల్లో పట్టును మరింత పెంచుకుని వచ్చే ఎన్నికల తర్వాత కూడా అధికారాన్ని సొంతం చేసుకుని టీఆర్ఎస్‌ను అజేయ శక్తిగా తీర్చిదిద్దాలని ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు వ్యూహాలు పన్నుతు న్నారు. ప్రశాంత్ కిషోర్ సూచనలు అంటూ ఇప్పుడు హడావిడి చేస్తున్నారు. మరోవైపు 2023లో జరిగే ఎన్నికలలో అధికారాన్ని మళ్లీ హస్తగతం చేసుకుని తన వారసుడిగా కుమారుడైన కెటిఆర్‌ను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టాలన్నదే కెసిఆర్ లక్ష్యంగా ఉందని లక్ష్యమని విపక్షాలు విమర్శలకు దిగుతున్నాయి. ఎపిలో వైకాపా ఎత్తుగడల రాజకీయాలతో టిడిపిని ఆత్మరక్షణలో పడేసింది. దీనికి తగ్గట్లుగా రెండేళ్లకు ముందే ఎపిలో విపక్ష టిడిపి సమరశంఖం పూరించి సాగుతోంది. వచ్చే ఎన్నికల్లో కూడా అధికారాన్ని అందుకోలేకపోతే, దుకాణం మూసుకోవాల్సి వస్తుందన్న భయంతో ఏపీలో ప్రతిపక్ష టిడిపి ఉంది. కార్యకర్తల్లో భరోసా నింపేందుకు అధినేత చంద్రాబాబు ముందే ఎన్నికల వార్ ప్రకటించారు. చంద్ర బాబు వైకాపాకు దీటుగా నాయకులను సమాయత్తం చేస్తున్నారు. మంత్రులు మొదలు సిఎం జగన్ వరకు టిడిపిపై విమర్శలు గుప్పిస్తున్నారు. పెద్దగా పట్టించుకోకుండా, చూసీచూడనట్లుగా ఉంటే ఓ రకంగా బాగుండేది. కానీ టిడిపిలో అందరూ స్పందించారు. దీనిని కూడా వైకాపా నేతలు క్యాష్ చేసుకునే పనిలో పడ్డారు. రాజకీయాలు మొత్తంగా ఇప్పుడు వైకాపా చుట్టు తిరుగుతున్నాయి. రాష్ట్రవిభజన తరవాత రెండు రాష్ట్రాల్లో ప్రాభవం కోల్పోయిన కాంగ్రెస్ కథ కంచికే అన్నట్లుగా ఇప్పుడు ఉన్న నేతలు కూడా పెద్దగా కనిపించడం లేదు. వచ్చే ఎన్నికలనాటికి ముఖ్యనేతలు కూడా అంతర్థానం ఖాయంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ నేతలు మళ్లీ పంచె భుజాన వేసుకుని వీధుల్లో పడుతూలేస్తూ గత వైభవం కోసం పాకులాడుతున్నా విభజన పాపం ఎపిలో వారిని ముందుకు సాగనీయడం లేదు. ఇప్పటి నుంచే పోరాటాలు చేద్దామన్నా కాలం కలసి రావడం లేదు. అయితే టిడిప లేదంటే వైకాపా అన్న రీతిలో ఎపిలో రాజకీయాలు సాగుతున్నాయి. దీంతో కాంగ్రెస్‌కు స్థానం దాదాపు లేనట్లుగానే గుర్తించాల్సి ఉంది. ఇంచుమించుగా ఉభయ తెలుగురాష్ట్రాల్లో ఇప్పుడ ఇదే పరిస్థితిని కొనసాగిస్తోంది. ఎపిలో ప్రత్యేకహోదా, తెలంగాణలో ప్రాజెక్టులపై పోరు ప్రధానాం శాలుగా వీరి పోరు సాగుతున్నా తెలంగాణలో ఉన్న పరిస్తితి కూడా ఎపిలో కాంగ్రెస్‌కు ఏలకుండా పోయింది. విభజనతో ఎపిలో తుడిచిపెట్టుకు పోయిన కాంగ్రెస్ మెల్లగా పుంజుకోవాలనుకుంటున్నా నాయకత్వ సమస్యతో పాటు పరిస్థితులు కూడా కలసి రావడం లేదు. గతంలో ప్రత్యేకహోదా కోసం కోటి సంతకాల సేకరణ, ధర్నాలు చేపట్టగా ఇప్పుడు మెల్లగా ప్రత్యేకహోదా రాదని తేలిపోవడం, ఇవ్వలేమని కేంద్రం ప్రకటించడంతో దానిపై నే ప్రధానంగా దృష్టి సారించింది. దీనిపై పోరాటం ఇక విఫల ప్రయత్నంగా మారింది. ప్రజలు కూడా దీనిని పెద్దగా పట్టించుకోవడం లేదు. ఏపీ ప్రజలకు చెప్పుకొనేందుకు ఓ బలమైన అస్త్రం లేకుండా పోయింది. ప్రత్యేకహోదా అంశం కాంగ్రెస్‌కు ఆక్సిజన్ నింపుతుందని ఆశించినా లాభం లేకుండా పోయింది. విభజన అపవాదు నుంచి ఏపీ కాంగ్రెస్ పార్టీ బయటపడే పరిస్థితులు కానరావడం లేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో పూర్తిగా తుడిచిపెట్టుకొని పోయిన ఏపి కాంగ్రెస్



పార్టీకి చెందిన పలువురు నేతలు అనేకులు ఇప్పటికే పార్టీని వీడారు. ఆనం,ధర్మాన, బొత్స తదితరులు పార్టీని వీడి వైకాపాలో కొనసాగు తున్నారు. కొందరు బిజెపిలో చేరారు. మరికొందరు టిడిపిలో దూకారు. కొందరు తెరచాటుకు వెళ్లారు. ప్రభుత్వ విధానాలపై విమర్శలను ఎక్కుపెడుతున్నా ప్రజల్లో కదలిక తేలకపోతున్నారు. రాష్ట్ర విభజన అనంతరం పార్టీని జనంలోకి తీసుకెళ్లేం దుకు ఏపి కాంగ్రెస్ పోరాటం చేసింది. సీనియర్ నేతలు ఎవరూ ఏపి కాంగ్రెస్‌లో చురుకైన పాత్ర పోషించ డంలేదు. తెలంగాణలో కాంగ్రెస్ నేతలు ఇంకా చురుకుగా ఉన్నారు. ఇక్కడ నేతలంతా ఉద్యమంలో ఉన్నారు. వారు గత కొంత కాలంగా ప్రాజెక్టులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తు న్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, ప్రాజెక్టుల రీ డిజైన్లపై పోరాడుతున్నారు. అయితే ఇందులో మంచి చెడులను పక్కన పెడితే ఈ కార్యక్రమాలపై పోరాటం చేస్తూ ప్రజల్లో ఓ చర్చను పెట్టగలిగారు. జిల్లాలో ఆందోళనలు చేపట్టడం లాంటి కార్యక్రమాలను చేశారు.వచ్చే ఎన్నికల నాటికి ఇదే దూకుడుతో ముందుకు సాగినా ఏ మేరకు ఫలితం సాధిస్తారని ఇప్పుడే చెప్పలేక పోయినా కాంగ్రెస్ చురుకుగా పోరాడుతోందని చెప్పగలం. టిఆర్ఎస్‌కు దీటుగా ఇప్పుడు కాంగ్రెస్, బిజెపిలు ఉద్యమిస్తున్నాయి. పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి నేరుగా టిఆర్ఎస్‌ను ఢీకొంటున్నారు. ఈ క్రమంలో రాహుల్ సభ కలసివచ్చేనా లేదా అన్నది కూడా ఇప్పుడే చెప్పలేం. ఇకపోతే తెలంగాణలో కెసిఆర్‌ను ఢీకొనడం కూడా అంత సులభంకాదు. కెసిఆర్ వ్యూహాలు ఎప్పుడు ఎలా ఉంటాయో చెప్పలేం. విపక్షాలకు దీటుగా ఆయన ఎత్తుగడలు వేస్తున్నారు. కొత్త పథకాలతో ముందుకు వస్తున్నారు. దళితబంధు ప్రకటించిన తరవాత పెద్దగా స్పందన రాకున్నా ఇప్పుడిప్పుడే మెల్లగా ప్రజల్లోకి వెళుతోంది. ఇది పెద్ద అసెట్ కానుంది. పెట్రో,గ్యాస్ ధరలు, వంటనూనెల ధరలు, జిఎస్టీ వంటివి బిజెపికి మైనస్ కానున్నాయి. మొత్తంగా రాజకీయంత ఇప్పుడు వేడి పుట్టిస్తున్నారు. తెలంగాణ లక్ష్యంగా కాంగ్రెస్, బిజెపిలు, ఆంధ్రా లక్ష్యంగా టిడిపి,జనసేన,బిజెపిలు మైదానంలోకి దిగాయి. అధికార పార్టీ వ్యూహాల ముందు వీరు ఏమేరకు నిలుస్తారన్నది చూడాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

“ ప్రజా మంటలు” తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, “ నేటి కథ” శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం.
రచయితలు తమ కథలను
mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

# క్రమ-శిక్షణ

బి. ఎన్. రావు కొత్తగా వచ్చిన విద్యాశాఖాధికారి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవతరగతి గదిలోనికి ప్రవేశించి విద్యార్థులవైపు చూడగానే ఆశ్చర్యపోయాడు “వాళ్ళు బడికి ఎలా వస్తున్నారో గమనించారా .మనముంటున్నది తెలుగు రాష్ట్రంలోనా ...విదేశంలోనా “ అంటూ ప్రక్కనున్న హెడ్ మాస్టర్ వైపు చూస్తూ ప్రశ్నించాడు బి. ఎన్. రావు. “సారీ సార్ ...వీళ్ళ తల్లి తండ్రులకు నోటీసు పంపాను ...కానీ ఎవరూ స్పందించలేదు “ “వాళ్ళు స్పందించలేదని మీరు మౌనంగా ఉండటం బాగోలేదు.మనది ప్రభుత్వ పాఠశాల విద్యార్థి చదువుతో పాటు క్రమశిక్షణను మాస్టారు తీర్చి దిద్దాలి. “ ఎంత చెప్పినా ఎవరూ వినిపించుకోలేదు సార్. “అన్నాడు హెడ్ మాస్టర్ “ విద్యార్థుల క్రమశిక్షణ కోసం మీరెటువంటి శిక్షయినా విధించడానికి పూర్తి అధికారం ఇస్తున్నాను .” అన్నారు బి. ఎన్. రావు. “ స్టూడెంట్స్, మేము చెప్పిన విధంగా వచ్చిన ఆ ఐదుమంది విద్యార్థులు తప్ప మిగతా వారినందరినీ మిమ్మల్ని ఇప్పుడే సస్పెండ్ చేస్తున్నాను. మీతల్లితండ్రులను వచ్చి మాట్లాడాకే మిమ్మల్ని అనుమతిస్తాము . మీరిప్పుడే వెళ్ళండి “ గట్టిగా చెప్పాడు హెడ్ మాస్టర్ .ఎక్కువ శాతం విద్యార్థులు సంతోషంతో వెళ్లడం గమనించారు ఆ మధ్యాహ్నం నుంచే చాలామంది విద్యార్థుల తల్లితండ్రులు హెడ్మాస్టరును కలసి మాట్లాడి వెళ్లారు.. మరుసటి రోజు విద్యార్థులు తరగతి గదిలోనికి ప్రవేశించగానే బడి బయట గేట్ మూసి తాళం వేశారు . పదవతరగతి గదిలోనికి ప్రవేశించిన హెడ్ మాస్టర్ “మీరందరూ మైదానం లోనికి వెళ్ళండి” అన్నారు. విద్యార్థులు ‘ ఎందుకని ‘ప్రశ్నించకుండా అనుమానంతోనే బడి మైదానంలోకి వెళ్లి చెట్టుకింద కూర్చొన్నారు హెడ్ మాస్టర్ పిల్లలవైపు చూస్తూ “ఆదర్శ విద్యార్థి అంటే మీరు చదువుతో పాటు క్రమశిక్షణతో నడుచుకోవాలి .బడిలో మీ వెర్రి వేషాలతో రావడం క్రమశిక్షణ అనిపించుకోదు




.ఫ్యాషన్ పేరుతొ మీలో చాలామంది మీతల్లి తండ్రులు వద్దంటున్నా వినకుండా మీజుట్టు కత్తిరించుకొన్నారు . వాడు తలకు ఇరువైపులా కాలువలు పెట్టినట్లు కత్తిరించుకొన్నాడు. వాడు సినిమా పేరు కనబడేలా కత్తిరించుకొన్నాడు . ఇక వీడు కోడిపుంజుజుట్టు కటింగ్ స్టైల్ అంటూ ముందు నుండి వెనుకావరకు కోడిపుంజు జుత్తులా ఉంచి చుట్టూ గుండు కొట్టించాడు .ఇలా ఒక్కొక్కరిగురించి చెబితే సమయం చాలదు .మామూలు కటింగ్ యాభై రూపాయలు అంటే వీళ్ళు ఐదువందలు, మూడువందల ఇచ్చి కటింగ్ చేసుకొంటున్నారు. మీ వెర్రి వేషాలను అరికట్టడం కోసం మీ తల జుట్టు సక్రమముగా ఉంచడానికి పది మంది హేర్ కటింగ్ షాప్ వారిని పిలుచుకొనివచ్చాము . “సార్ ఇది అన్యాయం మేము సమ్మె చేస్తాము. “ ఆవేశంతో అన్నాడు ఒక విద్యార్థి ‘ తల్లితండ్రులు ఉపాధ్యాయులు కలసి మాట్లాడుకొని నిర్ణయాలు తీసుకొంటే విద్యార్థులు మంచి మార్గంలో నడవడానికి అవకాశముందంటూ మన విద్యాధికారి చెప్పారు మీ తల్లి తండ్రులూ మాతో కలసి మాట్లాడక మీ జుట్టు కత్తిరించడానికి సంతోషముతో అనుమతి పత్రం వ్రాసిచ్చారు. ఎవరూ అల్లరి చేయకుండా అక్కడ జుట్టు కత్తిరించుకోండి . మీ ఫ్యాషన్లు, అభిరుచులు బడిబయట పెట్టుకోండి. బడిలో అందరూ ఒకే పద్ధతిలో క్రమశిక్షణ తో నడుచుకోవాలి “ అన్నాడు.

ఓట్ర ప్రకాష్ రావు,

# అద్వైత మత స్థాపకులు ఆదిశంకరులు

## వైశాఖ శుక్ల పంచమి శంకర భగవత్పాదుల 1234వ జయంతి

“ శంకారూపేణ మచ్చిత్తం పంకీకృతమభూద్యయా, కింకరీ యస్య సా



మాయా శంకరాచార్యమాశ్రయే”...
“సదాశివ సమారంభాం శంకరాచార్య మధ్యమాం, అస్మదాచార్య పర్యంతాం వందే గురు పరంపరాం”
వేదాలలో ఉపనిషత్తులలో, భగవద్గీతలో ఉన్నదే అయినప్పటికీ, ప్రజలు మరిచిపోయిన అంశాలను తిరిగి ఉటంకిస్తూ, బౌద్ధ మతం లోని మంచి సిద్ధాంతాలను చేర్చి, అద్వైత మత స్థాపన ఆచార్యుడైనాడు ఆదిశంకరుడు. తూర్పున పూరీ జగన్నాథంలో గోవర్ధన మఠం, పశ్చిమాన ద్వారకలో కాళికా (శారదా)మఠం, ఉత్తరాన బదరీ కేదారంలో జ్యోతిర్మఠం, దక్షిణ దిశలో శృంగేరి యందు శృంగగిరి శారదా మఠం స్థాపించి, మత కార్యనిర్వాహణ కోసం, దేశం నలు చెరుగులా సంచరించి, అద్వైత తత్వాన్ని వివరించి, దిగ్విజయ యాత్ర కొనసాగించా రాయన. సమకాలీన హైందవ మతంపై అత్యంత ప్రభావం కలిగిన సిద్ధాంతవేత్త ఆయన. హిందూ మతాన్ని ఉద్ధరించిన త్రిమతా చార్యులలో ప్రథములు ఆది శంకరులు. క్రీస్తుశకం 788 - 820 మధ్య శంకరులు జీవించి ఉంటారని ఒక భావన.“దుష్టాచార వినాశాయ ప్రాదుర్భూతో మహీతలే, న ఏవ శంకరాచార్య సాక్షాత్ కైవల్య నాయక:” దుష్టాచారాలను, నశింప చేసేందుకై, కైలాస నాథుడే ఆది శంకరుని రూపంలో అవతరించారని “శివ న్యాసం” స్పష్ట పరుస్తున్నది. “కరిష్యత్సవతారం స్వం శంకరో నీల లోహిత: శ్రౌత, స్మార్త ప్రతిష్ట అర్థం భక్తానాం హిత కామ్యాయా”. శ్రౌత స్మార్త ప్రతిశ్టార్థం భక్తానాం హిత కామ్యాయా. శ్రౌత స్మార్త క్రియలను సుప్రతిష్టితం చేసి, వైదిక మార్గాన్ని సక్రమంగా నిలబెట్టడానికి, త్రినేత్రుడు స్వయంగా శంకరుల రూపంలో అవతరించారని కూర్మపురాణం విశదీకరిస్తుంది. త్రిచూర్ లోని వృషాచల పర్వతం పై గల శివున్ని ప్రార్థించి ఆయన అనుగ్రహం పొందిన, కృష్ణ యజుర్వేద శాఖకు చెందిన, నంబూద్రి బ్రాహ్మణ దంపతులైన ఆర్యాంబ, శివగురువులకు, కేరళలోని పూర్ణ నది తీరాన గల కాలడిలో, ఉత్తరాయణ పుణ్య కాలమున వైశాఖ శుక్ల పంచమి నాడు, శివుని జన్మ నక్షత్రమైన ఆరుద్రలో, సూర్యుడు శని, గురుడు, కుజుడు ఉచ్ఛ స్థితిలో ఉండగా శంకరులు జన్మించారు. మూడవ యేటనే తండ్రిని కోల్పోయిన శంకరులకు ఐదవ యేట ఉపనయన సంస్కారము జరిగింది. బ్రహ్మచర్య దీక్షలో భాగంగా మాధుకరం కోసం భిక్షాటనకు వెళ్లిన శంకరులకు ఒక పేద బ్రాహ్మణుని యింటి యిల్లాలు వద్ద ఉసిరికాయ తప్ప ఏమీ దొరకలేదట. ఆమె దుస్థితికి కరిగిన శంకరులు లక్ష్మీదేవిని కనకధారా స్తోత్ర రూపంలో ప్రార్థించగా ఆ తల్లి కరుణించి ఆ ఇంట బంగారు ఉసిరికలు కురిపించి వారి దారిద్ర్యాన్ని పోగొట్టిందట. సన్యాసం తీసుకోవడానికి తల్లిని అనుమతి కోరగా, ఆమె నిరాకరించగా ఒక నాడు, పూర్ణా నదిలో స్నానమాచరించే సమయాన, మొసలి పట్టుకోగా, మరణించే లోగా నైనా సన్యాసిగా ఉంటానని, తల్లిని కోరగా, ఆమె అంగీకారంతో సన్యాసిగా మారే మంత్రం పఠిస్తూ ఉండగా, మొసలి శంకరులను వదిలేసింది. వ్యాస కుమారుడైన, శుకుని శిష్యులైన, గౌడపాదుల శిష్యుడైన, గోవింద భగవత్పాదుల నర్మదా తీర గుహ దర్శనం లభించింది. తల్లి అనుమతితో సన్యాసం స్వీకరించి శంకరులు భారత దేశ యాత్ర మొదలు పెట్టారు. ఉధృతంగా ప్రవహిస్తున్న నర్మదా నదిని తన కమండలములో బంధించిన శంకరుని చూసి ముగ్ధులైన గురు గోవింద భగవత్పాదులు శంకరులను తన శిష్యునిగా స్వీకరిస్తారు.గోవింద పాదులు జ్ఞాన సమాధి నుండి చూసి, సాక్షాత్తూ భువికి దిగివచ్చిన పరమ శివుడే శంకరుడు అని అన్నారు. శంకరులు మొదటి సారిగా, గోవింద భగవత్పాదులకు పాదపూజ చేయగా, నేటికీ ఆ పరంపర కొనసాగుతూనే ఉంది. గురుసేవ తోనే జ్ఞానార్జన సాధ్యమని, ప్రపంచానికి ఆయన చాటారు. వారణాసిలో సదానందుడు శంకరుని మొదటి శిష్యులయ్యారు. గంగా నది వైపు వెళుతున్న సమయంలో, నాలుగు శునకాలతో, చండాలుడు అడ్డు రాగా, చండాలుని మాటలు విన్న శంకరుడు... పరమశివుడే చతుర్ వేదాలతో వచ్చాడని గ్రహించి, మనీషా పంచక స్తోత్రం చేసి, బ్రహ్మ సూత్రాలకు బాష్య సూత్రాలు రాసి, సిద్ధాంతం వ్యాప్తికి, సంరక్షణకు దేశవ్యాప్తంగా శిష్యులను పంపాలని, శివుని ఆదేశం పొంది, కర్తవ్య ముఖులైనారు శంకరులు. ఎనిమిది రోజుల చర్చ అనంతరం, వ్యాస భగవానుని సంతృప్తిపరచి, ఆయుర్దాధిక వరం పొందారు. శంక రులు సన్యాసం తీసుకున్నాక, కొత్త పేరును సూచించే యోగ పట్టం... తీర్థ, ఆశ్రమ, వన, గిరి, అరణ్య, పర్వత, సాగర, సరస్వతి, భారతి, పురి అనే పది పేర్లను, శంకరుడు మఠం నిర్వాహకులకు నిర్ణయించారు. సాంఖ్య, బౌద్ధ, జైన, వైశేషిక వాదాలను, వేదాంత విరుద్ధ హిందూ భావజాలాన్ని ఖండించి, ఉపనిషత్తుల ఆధారంగా, అద్వైత మతాన్ని నిరూపణ చేసేందుకు స్వానుభవాన్ని జోడించి, తర్కానికి ప్రముఖ స్థానం కల్పించి, భాష్యాలు, ప్రకరణ గ్రంథాలు, స్తోత్రాలు రచించారు. ఆత్మ , బ్రహ్మం (పరమాత్మ) ఒకటే అనేది అద్వైత మూలసూత్రం. ఇందుకు మౌలిక సూత్రాలను, ఉపనిషత్తులు, భగవద్గీత, బ్రహ్మ సూత్రాలు, ప్రస్థాన త్రయం నుండి ఆయన గ్రహించారు. క్షీణ దశలో ఉన్న హిందూ మతాన్ని పునరుద్ధరించి, వివిధ శాఖల పండితులను ఓడించి, తన సిద్ధాంతాన్ని ఒప్పించి, భగవంతుని నమ్మే వారందరినీ ఏకీ కృతుల చేసి వేదాలలో విశ్వాసాన్ని, హిందువులలో ఆత్మ విశ్వాసాన్ని పెంచారు. బ్రహ్మచర్యాశ్రమం నుండే సన్యాసం స్వీకరించారు. సన్యాసి అయి ఉండి, తల్లికి అంత్యక్రియలు నిర్వహించి, డెబ్బై రెండు మతాల వారిని జయించి, సూత్ర భాష్య శతాధిక ఉద్గ్రంతాలు రచించి, బ్రహ్మసూత్రాల భాష్య కారుడై, కైలాస నాథుని అనుగ్రహం వల్ల జన్మించి, “సుఖం కలిగించు వాడు” అనే అర్థముతో “శంకర” నామాంకితులై, 32 ఏళ్ళకే, కైలాస గమనం చేసిన శంకరునికి ప్రత్యేకతలున్నాయి. నువ్వు వేరు... నేను వేరు’ అనే సంకుచిత మార్గం నుండి ‘అందరమూ ఒకటే’ అన్న విశాల మార్గంలోకి రప్పించిన వేదాంతి. ‘జీవుడే బ్రహ్మం... బ్రహ్మమే జీవుడు. ఆ ఇద్దరికీ తేడాలేదు. చుట్టూ కనిపించేదంతా మాయ మాత్రమే. అజ్ఞానం లోనుండి బయటపడి తనను తాను తెలుసుకో గలగాలి’ అని ఆది శంకరుడు ఉద్భోదించారు. ఆయన చేసిన స్తోత్రాల్లో మనీషా పంచకము, సాధన పంచకము, భజ గోవిందము, గోవిందాష్టకము, పాండు రంగాష్టకము, శివ సువర్ణ మాలా స్తోత్రము, అర్ధనారీశ్వర స్తోత్రము, కాలభైరవాష్టకము, దక్షిణామూర్తి స్తోత్రము, నిర్వాణ షట్కము, అన్నపూర్ణాష్టకము, అచ్యుతాష్టకము, మహిషాసుర మర్దిని స్తోత్రము, త్రిపురసుందరీ స్తోత్రము, భుజంగాష్టకాలు, భవాన్యష్టకము, దేవీ నవరత్న మాలికా, విశ్వనాథా ష్టకము, ఉమామహేశ్వర స్తోత్రము, సౌందర్య లహరి, శివానంద లహరి, వివేక చూడామణి మొదలైనవి. ఆయన స్థాపించిన పీఠాధిపతులు కూడా శంకరాచార్య నామాన్ని అనంతర కాలంలో ఉటంకింప బడుతుండగా, ఆది శంకరులుగా చిర స్మరణీయులు అయినారు శంకర భగవత్పాదులు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# రోడ్డు పక్క హోటళ్లల్లో నాణత్యకు పాతర

## రుచిపేరుతో దోచేస్తున్న వ్యాపారులు



విజయవాడ,మే5 : ప్రముఖ హోటళ్లలోనే నాణ్యత సంగతెలా ఉన్నా పరిశుభ్రత పాటించడంలేదు. ధరలను పెంచినా నాణ్యత,పరిశుభ్రతల విసయంలో పెద్దగా శ్రద్ద తీసుకోవడం లేదని భోజన ప్రియులు వాపోతున్నారు. ఇటీవల దాడుల్లో డొల్ల బయటపడ్డా మళ్లీ యధావిధిగానే ఉంటున్నారు. ఈ క్రమంలో హోటళ్లకు వెళ్లి తినాలంటే భయమేస్తోందని ప్రజలు అంటున్నారు. దీనికితోడు రోడ్ సైడ్ హోటళ్లు, డాబాల్లో నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నారు. రుచి, శుచితో సంబంధం లేకుండా కేవలం ధనార్జనే ధ్యేయంగా నిర్వాహకులు వాటిని నిర్వహిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతూ వేల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. నగరాల్లో వందలాదిగా ఇటీవల హోటళ్లు, డాబాలు వెలిశాయి. నిత్యం వేలలాది మంది ఇందులో అల్పాహారం, భోజనం చేస్తుంటారు. వీటిలో ఏ ఒక్క దాంట్లో కూడా నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదు. పైపై హంగులకే ప్రాధాన్యతను ఇస్తూ శుభ్రతను మరస్తున్నారు. ముఖ్యంగా మాంసాహారభోజనాల్లో విపరీతమైన కల్తీ జరుగుతోంది. నాశిరకం, చెడిపోయిన పదార్థాలను తీసుకొచ్చి వాటితో వివిధ రకాల మంసాహారాలను తయారు చేస్తున్నారు. రాత్రి సమయాల్లో మిగిలిన పదార్థాలను ఫ్రిజ్‌లో ఉంచి మరుసటి రోజు ఉదయం వండుతున్నారు. ఇవేవి తెలియని ప్రజలు వాటిని తిని ఆరోగ్యాలు గుల్ల చేసుకుంటున్నారు. చికెన్, మటన్ బిర్యానీలు చల్లారిన తర్వాత వాటిని వేడి చేసి అమ్ముతున్నారు. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు, ఇటు చెన్నై తదితర ప్రాంతాలకు వాహనాలు వెళ్తుంటాయి. ముఖ్యంగా లారీల్లో వివిధ సరుకులను తీసుకెళ్తాంటారు. లారీల డ్రైవర్లు, క్లీనర్లు ఎక్కువగా హోటళ్లు, డాబాల్లో తింటుంటారు. వీరంతా స్థానికులు కాకపోవడంతో ఏది ఇచ్చినా తింటారన్న ఉద్దేశంతో యజమానులు వారికి నాసిరకం భోజనాలను ఇస్తున్నారు. నాణ్యతను పాటించని భోజన శాలలపై తనిఖీలు చేయాల్సిన ఫుడ్ఇన్స్‌పెక్టర్లు వాటిపై కన్నెత్తి చూడడం లేదు. గడిచిన దశాబ్ద కాకలంలో మండంలో ఒక్క సారి కూడా ఫుడ్ ఇన్స్‌పెక్టర్లు తనిఖీ చేసిన దాఖాలాలు లేవంటే పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న హోటళ్లు, డాబాలపై తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రోన్‌తో భేటీ

## పలు అంశాలపై చర్చించిన ప్రధాని మోడీ

ప్యారిస్,మే5 : మూడు యూరప్ దేశాల పర్యటనలో భాగంగా ఫ్రాన్స్‌లో ఆ దేశ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రోన్‌తో భేటీ అయ్యారు భారత ప్రధాని నరేంద్ర మోదీ. భారత కాల మానం ప్రకారం.. బుధవారం అర్ధరాత్రి వీళ్ల భేటీ జరిగింది. ఈ సందర్భంగా మాక్రోన్‌తో భేటీని ఇద్దరు మిత్రుల కలయికగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. బుధవారం సాయంత్రం ఫ్రాన్స్‌లో అడుగుపెట్టిన ప్రధాని మోదీ.. ప్యారిస్‌లోని అధ్యక్ష అధికార భవనం ఎల్‌వైసీ ప్యాలెస్‌కి చేరుకున్నారు. అక్కడ వీళ్లద్దిరి భేటీ జరిగింది. ఇరువురు నేతలు ద్వైపాక్షిక, వ్యూహాత్మక అంశాలపై చర్చించుకున్నారు. అలాగే మంగళవారం మాక్రోన్, పుతిన్ మధ్య సంభాషణ జరిగినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఉక్రెయిన్ పరిణామాలపై ప్రధాని మోదీ, ఫ్రాన్స అధ్యక్షుడు మాక్రోన్ మధ్య ప్రస్తావన వచ్చినట్లు తెలుస్తోంది. ఇక ప్రధాని మోదీ సైతం ఉక్రెయిన్ యుద్ధంలో విజేతలంటూ ఎవరూ ఉండబోరని, పైగా పేద, అభివృద్ధి చెందుతున్న దేశాలపై ఈ ప్రభావం చూపిస్తుందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. జర్మనీ, డెన్మార్క్, ఫ్రాన్స్ దేశాల పర్యటన ముగియడంతో దేశ ప్రధాని నరేంద్ర మోదీ భారత్‌కు తిరుగుప్రయాణం అయ్యారు.

# జోష్ నింపేనా?

మొదటిపేజీ తరువాయి..

ఈ క్రమంలో డిక్లరేషన్‌పై ఆసక్తి నెలకొంది. ఈ మేరకు రాహుల్ సభకు భారీగా ఏర్పాట్లు చేశారు. పిసిసి చీఫ్‌గా రేవంత్‌ను నియమించాక రాహుల్ తెలంగాణకు రావడం ఇదే ప్రథమం. ఈ సభతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపాలని చూస్తున్నారు. అలాగే అధికార టిఆర్ఎస్ అరాచకాలను ఎండ గట్టాలన్న లక్ష్యంతో ఉన్నారు. హనుమకొండలో శుక్రవారం తలపెట్టిన 'రైతు సంఘర్షణ సభ'... కాంగ్రెస్‌లో జోష్ నింపుతుందదన్న భరోసాలో భారీగా ఏర్పాట్లు చేసారు. సభ విజయవంతానికి హస్తం నేతలు ఒక్కటై కదిలారు. ఏఐసీసీ, టీపీసీసీ నాయకత్వం దిశా, నిర్దేశం చేయడంతో కాంగ్రెస్ శ్రేణులు కదనోత్సాహంతో ఉన్నారు. కాంగ్రెస్ నాయకత్వం ఇప్పటికే 'సభ' ప్రతిష్టాత్మకతను ప్రకటించింది. రైతుల సమస్యలే ప్రధాన అజెండాగా సభను నిర్వహిస్తోంది. రైతు శ్రేయస్సే ప్రధాన అంశంగా 'వరంగల్ డిక్లరేషన్'ను రాహుల్‌గాంధీ ప్రకటించ నున్నట్లు కాంగ్రెస్ నేతలు వెల్లడించిన నేపథ్యంలో ముఖ్యంగా వరంగల్ ఉమ్మడి జిల్లా రైతులు, ప్రజా సంఘాలు ఇతర వర్గాలో ఆసక్తి నెలకొంది. రంగల్‌లోనే సభ నిర్వహించాలని టీపీసీసీ తలపెట్టడానికి పోరుగల్లు నుంచే సమర శంఖం పూరించాలనే ఉద్దేశమైతే... ఆర్ట్స్ కళాశాల మైదానాన్ని ఎంపిక చేసుకోవడానికి ప్రధాన కారణం 2002లో జరిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సభ. నాడు ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ సభ కాంగ్రెస్ దిశను మార్చి కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొచ్చింది. 20 ఏళ్ల తరువాత ఇక్కడే 'రైతు సంఘర్షణ సభ' నిర్వహణ ద్వారా తిరిగి అధికారాన్ని పొందుతామనే ధీమాతో టీపీసీసీ సభ నిర్వహణ కు ఆర్ట్స్ కళాశాల మైదానాన్ని ఎంచుకుంది. 5 రోజులుగా ఏఐసీసీ నుంచి జిల్లా నాయకత్వం వరకు 'రైతు సంఘర్షణ సభ' నిర్వహణ ప్రణాళికలో తలమునకలయ్యారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఏప్రిల్ 21న హనుమకొండకు వచ్చారు. సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల' మైదానంలో మే 6న సభను నిర్వహిస్తా మని అధికారికంగా ప్రకటించారు. ముఖ్య అతిథిగా ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ పాల్గొంటారని వెల్లడించారు. ఆ తదుపరి 23, 24 తేదీలలో హైదరాబాద్‌లో జిల్లా నేతలతో సమావేశమై కార్యాచరణను ఉపదేశించారు. ఢిల్లీ నుంచి జిల్లా వరకు నేతలు హనుమకొండకు తరలివస్తూ ఏర్పాట్లను ముమ్మరం చేశారు. సభ నిర్వహణ కోసం టీపీసీసీ మొత్తంగా 28 కమిటీలను ఏర్పాటు చేసి బాధ్యతలను విభజించింది. సభకు 5 లక్షల మందిని తరలించాలని టీపీసీసీ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 2300కు పైగా బస్సులు, 2వేల డీసీఎంలు, 5వేలకు పైగా క్రూజర్స్, టాటా ఎస్ ఆటోలు 40 వేలు ఇతర వాహనాలను భారీ సంఖ్యలో తరలింపునకు సమకూర్చుకుంది. టూ వీలర్స్‌పై కూడా ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి కార్యకర్తలు, నేతలు తరలేలా ఏర్పాట్లు జరిగాయి. ఇకపోతే రాహుల్ గాంధీ 2 రోజుల తెలంగాణ పర్యటనకు సంబంధించిన కార్యక్రమాన్ని టీపీసీసీ విడుదల చేసింది. దాని ప్రకారం... మే 6వ తేదీ సాయంత్రం 4:50కి రాహుల్ గాంధీ ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరుకుంటారు. అక్కడి నుంచి సాయంత్రం 5:10కి హెలికాప్టర్ ద్వారా వరంగల్ బయలుదేరుతారు. సాయంత్రం 6:05 గంటలకు వరంగల్ ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన రైతు సంఘర్షణ సభలో పాల్గొంటారు. సభ అనంతరం రాత్రి 8 గంటలకు రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి రాత్రి 10:40 హైదరాబాద్ చేరుకుంటారు. రాత్రి బంజారాహిల్స్ తాజ్ కృష్ణ హోటల్‌లో స్టే చేస్తారు. మరుసటి రోజు శనివారం మధ్యాహ్నం 12:30 గంటలకి హోటల్ తాజ్ కృష్ణ నుంచి బయలుదేరి 12:50కి సంజీవయ్య పార్కు కు చేరుకుంటారు. అక్కడ దివంగత కాంగ్రెస నేత, మాజీ సీఎం సంజీవయ్యకు నివాళులు అర్పిస్తారు. తర్వాత



మధ్యాహ్నం 1:15 గంటలకు సంజీవయ్య పార్కు నుంచి బయలుదేరి 1:30కి గాంధీ భవన్ చేరుకుంటారు. మధ్యాహ్నం 1:45 నుంచి 2:45 గంటల వరకు గాంధీ భవన్ లో పార్టీ అంతర్గత కార్యక్రమంలో పాల్గొంటారు. రాష్ట్రంలో రాజకీయాల తీరు, పార్టీ పరిస్థితి తదితర విషయాల గురించి టీపీసీసీ నేతలతో రాహుల్ చర్చించనున్నారు. ఆ సమావేశానంతరం మధ్యాహ్నం 3 గంటలకు గాంధీ భవన్ నుంచి రోడ్డు మార్గం ద్వారా శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుం టారు. సాయంత్రం ఏయిర్‌పోర్టుకు చేరుకుంటారు. సాయంత్రం 5:50 గంటలకు ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్తారు. ఇకపోతే రాహుల్ సభ కోసం భారీగా జనాలను తరలించనున్నారు. వరంగల్‌సభ ఆరంభానికి ముందు రాహుల్‌గాంధీ రైతు కుటుంబాలను కలిసి ప్రధాన వేదికపై ఆసీనులవుతారు. సభ ప్రధాన వేదికపై రాహుల్‌గాంధీతో పాటు మొత్తంగా 50 మంది నేతలు కూర్చుంటారు. ఇక వేదిక వెనకాల గ్రీన్ రూమ్ నిర్మిస్తున్నారు. 40 మంది వరకు ఏఐసీసీ, టీపీసీసీ, జిల్లా స్థాయి ముఖ్య నేతలు వేదికపైకి ఆహ్వానించని వారు గ్రీన్ రూమ్‌లో ఉంటారు. ఖాజీపేట ఫాతిమానగర్ సెయింట్ గాబ్రియేల్ హెలీప్యాడ్ వద్దకు రాహుల్ గాంధీ 5 గంటల సమయంలో చేరుకుంటారు. అక్కడి నుంచి వాహనాల ర్యాలీ ద్వారా సభ వేదిక వద్దకు 5:30 గంటలకు చేరుకుంటారు. ఫాతిమానగర్ నుంచి రాహుల్‌గాంధీ ఓపెన్ టాప్ వాహనంలో ప్రజలకు అభివాదం చేస్తూ కదులుతారు. దాదాపు 2.5 కిలోమీటర్ల పొడవునా రాహుల్‌గాంధీ ర్యాలీ ఉండడంతో రోడ్డుకు ఇరువైపులా బారికేడ్ల నిర్మాణం ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## ధాన్యం కొనకుండా బీజేపీ, టీఆర్ఎస్‌ల డ్రామాలు

మొదటిపేజీ తరువాయి..

టీఆర్ఎస్ నాటకాలు ఆడుతున్నాయని అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతులకు అండగా ఉండేందుకే రాహుల్ రాష్ట్ర పర్యటన చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు ఏం చేస్తామనేది ప్రకటిస్తామన్నారు. సీఎం కేసీఆర్ అవినీతిక అవధులు లేవని రేవంత్ రెడ్డి ఆరోపించారు. యాదాద్రి ఆలయ నిర్మాణంలో కేసీఆర్ కుటుంబం అవినీతికి పాల్పడిందన్నారు. కేసీఆర్ కుటుంబం ఆస్తులు నిజాం సంపదను మించిపోయాయని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై కాంగ్రెస్ చేయబోతున్న యుద్దానికి రైతులు అండగా నిలబడాలని రేవంత్ రెడ్డి కోరారు. బీజేపీ టీఆర్ఎస్ పార్టీలు రైతులను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు చేయమని రైతులు అడుగుతుంటే ధర్నాల పేరుతో ఆ రెండు పార్టీలు నాటకాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్న ఆయన.. పాలనాపగ్గాలు చేపట్టాక రైతుల కోసం ఏం చేయబోతున్నామన్నది రాహుల్ సభలో ప్రకటిస్తామని చెప్పారు. అన్నదాతలకు అన్ని రకాల సబ్సిడీలు అందిస్తామని హామీ ఇచ్చారు. వరంగల్ సభకు రాష్ట్రంలోని రైతు కుటుంబాలన్నీ తరలిరావాలని పిలుపునిచ్చారు. రాబోయే సోనియమ్మ రాజ్యంలో 2004నాటి బంగారు పాలన అందిస్తామని చెప్పారు. కేసీఆర్ అవినీతికి అవధుల్లేకుండా పోయిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. చివరకు యాదగిరి నర్సింహ స్వామి దేవాలయ నిర్మాణంలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. రూ.2000కోట్లతో నిర్మించిన దేవాలయంలో కేసీఆర్ కుటుంబ అవినీతి దాగి ఉందని రేవంత్ మండిపడ్డారు. అమరవీరుల స్థూపం విషయంలోనూ ఇదే జరగుతోందన్న ఆయన.. రూ.62 కోట్లతో మొదలుపెట్టిన పనులు, రూ.200కోట్లు చెల్లించినా పూర్తి కాలేదని అన్నారు. కేసీఆర్ కుటుంబ సంపద నిజాం వారసుల సంపదను మించిపోయిందని సటైర్ వేశారు. రాహుల్ గురించి మాట్లాడే అర్హత,స్థాయి కూడా లేని వ్యక్తి మంత్రి హరీష్ రావని పిసిసి చీఫ్ రేవంత్ మండిపడ్డారు. ఏం చేయడానికి రాష్ట్రానికి వస్తున్నారని మంత్రి హరీశ్ రావు రాహుల్ ను ఉద్దేశించి చేసిన కామెంట్స్‌కు టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. 'పోలీసు పహారాలేనిదే నువ్వు, నీ మామ తెలంగాణలో తిరగలేని పరిస్థితి ఎందుకొచ్చింది హరీష్' అని ప్రశ్నించారు. నీ పర్యటన నేపథ్యంలో పొలాలకు వెళ్లి రైతులను ఎందుకు అరెస్ట్ చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల కోసం కాంగ్రెస్ చేసిన త్యాగాలు తనలాంటి అల్లులకు అర్థం కావని హరీష్ ను విమర్శించారు. రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి, అర్హత హరీష్‌కు లేవని రేవంత్ స్పష్టం చేశారు. టీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రైతులను మోసం చేస్తున్న తీరును వరంగల్ సభలో ఎండుగడుతామని కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వరంగల్‌లో జరగబోయే సభలో రైతులకు సంబంధించిన అంశాలపై రాహుల్ గాంధీ మాట్లాడతారని చెప్పారు. 'జనం వాయిస్ దృశ్య కావ్యం' ప్రజా యుద్ధనౌక గద్దర్ వాయిస్ తో చేయించామన్నారు. వరంగల్ లో తలపెట్టిన రైతు సభకు రాహుల్



గాంధీ వస్తున్నారని, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు గీతారెడ్డి పిలుపునిచ్చారు. జవహర్ లాల్ నెహ్రూ కుటుంబం దేశానికీ ఎన్నో సేవలు అందించిందని చెప్పారు. 'జనం వాయిస్ దృశ్య కావ్యం'లో ప్రజా యుద్ధ నౌక గద్దర్ చక్కటి వాయిస్ అందించారని అన్నారు.

## తెలంగాణ రాజ్యసభ స్థానానికి 30న ఎన్నిక

### షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం



న్యూఢిల్లీ,మే5: తెలంగాణలో ఖాళీగా ఉన్న రాజ్యసభ స్థానానికి 30న పోలింగ్ జరుగనుంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన చేసింది. రాజ్యసభ ఎన్నికకు నగరా మోగింది. తెలంగాణ రాజ్యసభ ఉప ఎన్నికకు షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈ నెల 12న నోటిఫికేషన్ విడుదల కానుంది. 19న నామినేషన్ల పరిశీలన, 30న పోలింగ్ నిర్వహించనున్నారు. బండ ప్రకాశ్ రాజీనామాతో ఏర్పడిన ఖాళీకి ఉప ఎన్నిక జరగనుంది. ఆయన ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. దీంతో రాజ్యసభకు ఖాళీ ఏర్పడింది. దీనిని ఎవరితో భర్తీ చేస్తారన్నది ఆసక్తిగా మారింది. ఆయనను రాజీనామా చేయించడంపైనా ఇప్పటివరకు ఎలాంటి వార్తలు రాలేదు.

## ధాన్యం సేకరించకుండా కేంద్రం కుట్రలు

**మిల్లులపై దాడుల వెనక ఇదే ఉద్దేశ్యం**

**తెలంగాణపై కక్షకట్టిన మోడీ సర్కార్**

**తడిసిన ధాన్యం ఆరబెట్టుకుని వస్తే కొంటాం**

**ఆర్థికమంత్రి హరీష్‌రావు వెల్లడి**

సిద్దిపేట,మే5: రైతుల నుంచి వడ్లు కొనుగోలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నదని ,వడ్ల కొనుగోళ్లను ఆలస్యం చేసే కుట్రలో భాగంగానే కేంద్రం మిల్లర్లపై తనిఖీలకు పాల్పడుతున్నదని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. గురువారం సిద్దిపేట మార్కెట్ యార్డును సందర్శించిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. అకాల వర్షాలతో చాలా చోట్ల ధాన్యం తడిసిపోయింది. తడిసిన ధాన్యం ఆరబెట్టి మిల్లర్లతో కొనుగోలు చేసేలా అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించిందన్నారు. జిల్లాలో తడిసిన ధాన్యాన్ని స్వయంగా అన్ని మార్కెట్లకు వెళ్లి చూశాం. మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యం ఆరబెట్టేందు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. సిద్దిపేటలో పండిన పంట అంతా కొనే విధంగా 600 ప్యాడీ క్లీనర్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. 421 సెంటర్లు జిల్లాలో ఏర్పాటు చేశా. చాలా చోట్ల ధాన్యం కొనుగోలు ప్రారంభమైందన్నారు. 4 వేల టార్పాలిన్ కవర్లు ఒక్క సిద్దిపేటలోనే కొనుగోలు చేశామని మంత్రి వివరించారు.రైతులు ప్రభుత్వంతో సహకరించి కళ్లంలోనే ఆరబెట్టి ధాన్యం తెస్తే ఆదే రోజు కొనడానికి అవకాశం ఉంటుందని హరీశ్ రావు సూచించారు. దేశంలో ఎక్కడైనా పండిన పంట కొనే వ్యవస్థ ఉంది. కానీ తెలంగాణ వడ్లు కొనమని మొట్టమొదటి సారి బీజేపీ ప్రభుత్వం మొండికేసి తొండాట ఆడుతుందని ఘటుగా విమర్శించారు. రా రైస్ కొంటం. బాయిల్డ్ రైస్ కొనం అన్నరు. వేసవిలో తెలంగాణలో బాయిల్డ్ రైస్ మాత్రమే వస్తుంది. అయినా తెలంగాణ ప్రభుత్వం 3 వేల కోట్ల భారం వహించి రైతులను కాపాడాలని, రైతులకు మద్దతు ధర కావాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నరు. కానీ కక్ష్య కట్టిన కేంద్ర ప్రభుత్వం రైతుల నుంచి వడ్లు కొనుగోలు చేసే సమయంలో 2,900 రైస్ మిల్లులపై దాడులు చేయిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక నెల ఆగి దాడులు చేస్తే ఎమవుద్ది. దేశ చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదు. రైతులు నష్టపోవాలి. వడ్లు కొనొద్దు అన్న కారణంతో ఎఫ్‌సీఐ అధికారులతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాడులు చేయిస్తోందని మండిపడ్డారు. మిల్లు యాజామాన్యాలను తమ ఆధీనంలో ఉంచుకుని సీజ్



చేస్తున్నరు. లారీలలో వడ్లు మిల్లుకు వెళ్తే దించే పరిస్థితి లేదు. మేం తనిఖీలు చేయవద్దని అనడం లేదు. ఒక్క నెల అయితే మా ధాన్యం కొనుగోలు పూర్తవుతుంది. మీ ఉద్దేశం ఏం? వడ్లు కొనుగోలు చేయకపోతే తెలంగాణ ప్రభుత్వానికి చెడ్డపేరు రావాలి. రైతుల వడ్లు కొనవద్దని చూస్తున్నరు. కుట్రతోనే కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. దీన్ని మేం తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రైతు సోదరులు దీన్ని గమనించాలన్నారు. సీఎం కేసీఆర్ 3 వేల కోట్లతో ధాన్యం కొనాలని నిర్ణయం తీసుకుంటే ఇప్పుడు రైతులు మిల్లర్ల వద్ద ధాన్యం దింపకుండా ఉండేలా చేస్తోంది. తడిస్తే రైతులు ఇబ్బంది పడేలా.. తెలంగాణ ప్రభుత్వంపై కోపం వచ్చేలా కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. తెలంగాణ రైతాంగం బీజేపీ కుట్రలు గమనించాలన్నారు. నల్ల చట్టాలు తేలేదు కాని, నల్ల వ్యవసాయ చట్టాలు తెచ్చారని ఎద్దేవా చేశారు. బాయిలకాడ మీటర్లు పెట్టాలంటున్నారు. డీజీల్ ధరలు పెంచారు. ట్రాక్టర్ తో దున్నడానికి ఎకరానికి ఐదు వేలు ఖర్చు అవుతుంది. వరి కోత మిషన్ తో పని ఇవాల రెండు వేలు దాటింది. ఎరువుల ధరలు పెంచారు. రైతులకు కేంద్రం చేసిన ఒక్క మంచి పని ఏదైనా ఉందా? అని సూటిగా ప్రశ్నించారు. తనిఖీల పేరుతో మిల్లర్లు వడ్లు కొనుగోలు చేయకుండా చేస్తున్నరు.

## యాదాద్రి పనులపై సీబీసిఐడీ విచారణ చేయాలి

**కాంట్రాక్టర్ ఎవరో గుట్టలో అవినీతిని తేల్చాలి**

**ఈవో గీతారెడ్డి ఇష్టానుసారంగా పనుల అప్పగింత**

**ఒక్కవానకే గుడిపనుల్లో బయటపడ్డ డొల్ల**

**భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి డిమాండ్**

యాదగిరిగుట్ట,మే5 : యాదగిరిగుట్ట పనులపై సీబీసిఐడీతో విచారణ జరిపించాలని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. గగతేడాది హైదరాబాద్‌లో కురిసిన వర్షాం లాంటిది పడివుంటే ఆలయం కూడా కుప్పకూలేదేమో అన్న ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్క వర్షానికే పనుల్లో నాణ్యత ఏపాటిదో తేలిపోయిందన్నారు. గురువారం ఆయన మండలంలోని చందుపట్లలో పీఏసీఎస్ పెంట్రోల్ బంకును ప్రారంభించాక మీడియాతో మాట్లాడారు. గత ఏడాది హైదరాబాద్‌లో పడినట్లు వర్షం పడలేదని.. అలా పడివుంటే యాదగిరిగుట్ట గుడి కూడా కులి పోయేదన్నారు. రెండు గంటల వర్షానికే క్యూ లైనులు, రోడ్లు, గుడికి ఎదురుగా చెరువు తయారైందన్నారు. ఎనమిది ఏండ్లుగా ఇరవైసార్లు వచ్చిన కేసీఆర్ ఏమి పరిశీలన చేశారన్నారు. పనుల నాణ్యతపై ఎందుకు ఆరాతీయలేదన్నారు. ఎవరా కాంట్రాక్టర్, సినిమా డైరెక్టర్ కి పని అప్పగించిన కేసీఆర్ యాదగిరిగుట్టను రెండు వేల కోట్ల రూపాయలతో నాశనం చేశాడని చెప్పారు. ఆ కాంట్రాక్టర్లు ఎవరు? దాంట్లో దోచుకుంది ఎంత, నాణ్యత మీద కూడా విజిలెన్స్ విచారణ జరిపించాలన్నారు. ముఖ్యమంత్రికి, విజిలెన్స్ వాళ్లకు ఈ మేరకు లెటర్ రాస్తానన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ లో ఉన్నారని.. వెంటనే వచ్చి యాదాద్రిని పరిశీలించాలన్నారు. ఇఓ గీతారెడ్డి ఇష్టానుసారంగా నామినేషన్ మీద పనులు ఇచ్చి తెలంగాణ రాష్ట్ర పరువు తీసిందన్నారు. ఈఓ గీతారెడ్డి దేవాదాయ శాఖ మంత్రి, స్థానిక



ఎమ్మెల్యే కూడా పట్టించుకోవడం లేదన్నారు. హరీష్‌రావుకు మంత్రి పదవి కేసీఆర్‌కు ముఖ్యమంత్రి పదవి సోనియాగాంధీ పుణ్యమని అన్నారు. సోనియా పుణ్యాన తెలంగాణ రాష్ట్రం వచ్చిందని.. ఆమె స్థానంలో ఎవరు ఉన్నా తెలంగాణ రాదని కేసీఆర్ చెప్పలేదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో తిరగడానికి సోనియాగాంధీ, రాహుల్ గాంధీకి హక్కు ఉందన్నారు. కానీ రాహుల్ సభలకు అనేక అవాంతరాలు సృష్టించారని మండిపడ్డారు.

## రాహుల్, రేవంత్ ఇద్దరూ ఐరన్ లెగ్గులే

**రాహుల్ ఎందుకు వస్తున్నారో ఎవరికీ తెలియదు**

**ఏనాడైనా రాహుల్ తెలంగాణ గురించి మాట్లాడాడా**

**ఎంపి ఆర్వింద్ జిల్లాకు ఒక్క పైసయినా తెచ్చాడా**

**మీడియా సమావేశంలో మండిపడ్డ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**

హైదరాబాద్,మే5 : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఇద్దరూ ఐరన్ లెగ్‌లే అని టీఆర్ఎస్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణకు రాహుల్ గాంధీ ఎందుకు వస్తున్నారో తెలియదని అన్నారు. నైట్ క్లబ్‌లో చైనా రాయబారితో ఉన్నది నిజం కాకపోతే బీజేపీ మీద పరువు నష్టం వేయాలన్నారు. రాహుల్ గాంధీ విద్యార్థులు, రైతులకు ఏం చెబుతారో చెప్పి రావాలని డిమాండ్ చేశారు. ఏ ఒక్క రోజు రాహుల్ తెలంగాణ గురించి మాట్లాడ లేదన్నారు. తెలంగాణ అమరుల కుటుంబాలకు క్షమాపణ చెప్పి రావాలన్నారు. మా పథకాలు మీ పాలిత రాష్ట్రాల్లో తెస్తామని చెప్పే ధైర్యం ఉందా రాహుల్ అని ప్రశ్నించారు. ధర్మపురి అరవింద్ పిచ్చి మాటలు మాట్లాడితే ఉరికించి కొడతారని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి హెచ్చరించారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్‌పై టీఆర్ఎస్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. స్పైస్ బోర్డుకు రూ. 6 కోట్ల నిధులు తెచ్చానని అరవింద్ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆయన తెచ్చిన నిధులు కేవలం రూ. 2 కోట్లకు మించలేదన్నారు. నిజామాబాద్ ఎంపీగా కవిత జిల్లాకు ఎన్నో కోట్ల నిధులు తెచ్చి, అభివృద్ధి పనులు చేపట్టారని గుర్తు చేశారు. అరవింద్ ఎంపీగా గెలిచి మూడేండ్లు అవుతున్నా



ఇప్పటి వరకు నిజామాబాద్ జిల్లాకు నిధులు తెచ్చిందేమీ లేదన్నారు. టీఆర్ఎస్ఎల్పీలో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎంపీ అరవింద్ ఓ అపరిచితుడి మాదిరి గా, అరాచకం సృష్టించే వాడిగా తయారయ్యాడని మండిపడ్డారు. నోరు తెరిస్తే బూతులు, అబద్దాలే మాట్లాడుతున్నాడని ధ్వజమెత్తారు. పసుపు బోర్డుపై మాట తప్పిన అరవింద్‌ను జీవితాంతం బాండ్ పేపర్లు వెంటాడుతూనే ఉంటాయన్నారు. ఎమ్మెల్సీ కవిత సంస్కారంగా మాట్లాడితే.. అరవింద్ మాత్రం ఏకవచనం తో సంస్కారహీనంగా మాట్లాడుతున్నారని కోపోద్రిక్తులయ్యారు. అవినీతిలో పుట్టి పెరిగిన అరవింద్ అవినీతి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని జీవన్ రెడ్డి విమర్శించారు. అవినీతి డబ్బులతోనే అరవింద్ పెద్దగా అయ్యాడు. అరవింద్ ఇంట్లోనే మూడు పార్టీలున్నాయి.. ముందు ఇంట గెలిచి రచ్చ గెలవాలని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యులపై అరవింద్ పరుష పదజాలంతో దూషిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని జీవన్ రెడ్డి హెచ్చరించారు. బీజేపీ బడా ఝూటా పార్టీ అని, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఓ ఝూటా మనిషి అని ధ్వజమెత్తారు. ఉపాధి నిధులు ఇవ్వాల్సిన కేంద్రాన్ని కాకుండా అవగాహన రాహిత్యంతో రాష్ట్రప్రభుత్వంపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకం అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రభాగాన ఉందని కేంద్రం పంపించిన ఐఏఎస్‌ల బృందం ప్రకటించిన విషయాన్ని సంజయ్ గుర్తించాలని హితవు పలికారు. కూలీలకు పనులు చేసే ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. ఉపాధి హామీ పథకం నిధుల మంజూరులో నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్రం వైఖరితో కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్‌ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. బీజేపీ నేతలు దద్దమ్మలని, బండి సంజయ్ కరీంనగర్‌కు ఒక మెడికల్ కళాశాల తీసుకురాలేకపోయారని ఆరోపించారు. పసుపుబోర్డు తీసుకు వస్తానన్న నిజామాబాద్ ఎంపీ అరవింద్.. మాటమార్చారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఉస్మానియాకు వచ్చి పబ్బుల గురించి విద్యార్థులకు చెబుతారా అని ఎద్దేవా చేశారు. హన్మకొండలో కాంగ్రెస్ చేపట్టే సభతో ఒరిగేది ఏమి లేదని స్పష్టం చేశారు.



# మొక్కలు నాటిన మంత్రులు

**ములుగు మే 05 (ప్రజామంటలు):** క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం సంధర్భంగా సిద్దిపేట జిల్లా ఆచార్య కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ములుగు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో మామిడి, ఆయిల్ పామ్ డెమో బ్లాక్, శ్రీగంధం డెమో బ్లాక్ లను సందర్శించి హార్టికల్చర్, సెరికల్చర్ ఎగ్జిబిషన్ సందర్శించి, మొక్కలు నాటిన మంత్రులు కేటీఆర్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, ఇంద్రకరణ్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి.

# వరంగల్ గడ్డ మీద రైతు సంఘర్షణ సభను విజయవంతం చేయాలి

**మానకొండూర్ మే 05 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుల వెంకటి రైతు సోదరులకు విజ్ఞప్తి లక్షలాది మందిగా తరలి వచ్చి బావి భారత ప్రధానమంత్రి ఎంపీ



ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ గారి భారీ బహిరంగ సభను లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయవలసిందిగా కోరనైనది. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఆదేశాల ప్రకారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ కవ్వం పెల్లి సత్యనారాయణ సూచన మేరకు ఇల్లంతకుంట మండలం నుండి భారీ సంఖ్యలో జనసమీకరణ చేయడం జరుగుతుంది. 1000 మందికి తగ్గకుండా రాహుల్ గాంధీ సభకు పోయి విజయవంతం చేయడం జరుగుతుంది. ఇల్లంతకుంట కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పసుల వెంకటి, ప్రధాన కార్యదర్శి వల్లెపు రజినీకాంత్, టౌన్ అధ్యక్షులు మామిడి నరేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బడుగు లింగం, బీసీ సెల్ మండల అధ్యక్షులు తాట్ల వీరేశం, దాసు తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ రూరల్ చింతకుంట గ్రామానికి చెందిన జిట్టావేణి వేణు కరోనా తో అనారోగ్యానికి గురై ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకోగా, ప్రభుత్వం నుండి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ నుండి లక్ష రూపాయల చెక్కును అందించిన చింతకుంట ఎంపిటిసి, కూడా డైరెక్టర్ తిరుపతి. పాల్గొన్నమాజీ వార్డు సభ్యులు గడ్డి ప్రదీప్, కిషోర్ రాజు కుమారస్వామి



# ప్రజా సంగ్రామ యాత్ర శిబిరానికి చేరిక

**మానకొండూర్ మే05 (ప్రజామంటలు):** మహబూబ్ నగర్ జిల్లాలో ప్రజా సంగ్రామ యాత్ర శిబిరానికి చేరుకున్న కరీంనగర్ జిల్లా మానకొండూర్ బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి గడ్డం నాగరాజు, బిజెపి మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పని తిరుపతి, కిసాన్ మోర్చ జిల్లా అధికార ప్రతినిధి బోళ్ళ శ్రీరాములు, మండల ప్రధాన కార్యదర్శి సోన్నకుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు దుర్గం శ్రీనివాస్ గౌడ్.




బిజెవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తిమ్మాపూర్ మండల అధ్యక్షులు గడ్డం అరుణ్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించిన దుర్సెట్టి సంపత్, యువమోర్చా నాయకులు

# నియంత రాజ్యం పోవాలి మహాజన రాజ్యం రావాలి

**జనగామ మే 05 (ప్రజామంటలు):** పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నియంత రాజ్యం పోయి మహాజన రాజ్యం రావాలని ఎం.ఎస్.పి. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంద కుమార్ మాదిగ అన్నారు. గురువారం



స్థానిక జనగామ జిల్లా కేంద్రంలోని విజయ ఫంక్షన్ హాల్ లో మహాజన సోషలిస్టు పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఎం.ఎస్.పి. జనగామ జిల్లా ఇన్చార్జ్ ఇనుముల నర్సయ్య అధ్యక్షత వహించగా జరుగగా ముఖ్య అతిథిగా మంద కుమార్ మాదిగ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన పార్టీ ఏదైనా ఉందంటే అది ఎం ఎస్ పి పార్టీ అని, ఎందుకంటే వృద్ధుల వితంతువులకి పెన్షన్ 2 వేల రూపాయలు వికలాంగుల పెన్షన్ 3 వేలు పెరగడానికి పేదల ఆరోగ్యానికి సంబంధించిన ఆరోగ్యశ్రీ కార్డు రావడం కోసం, రేషన్ కార్డు బియ్యం కోట నాలుగు కిలోల నుండి 6 కిలోలు పెరగడం కోసం పోరాటం చేసిన పార్టీ ఎం. ఎస్పి రాష్ట్ర వ్యాప్తంగా చేసిన పోరాటాలు కారణమని వ అన్నారు. అనేక కార్యక్రమాలు సంక్షేమ ఫలాలు సమాజానికి అన్ని అందించినటువంటి మహాజన సోషలిస్టు పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి బలోపేతం చేయాల్సిన కార్యకర్తలుగా మనందరిపైనా ఉందని పిలుపునిచ్చారు. ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ పార్టీ అని, పార్టీ బలోపేతానికి శ్రమనే పెట్టుబడిగా పెట్టి టి.ఆర్.ఎస్ కు ప్రత్యామ్నాయ శక్తిగా నిలబెట్టాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి పార్టీ మండల ఇంచార్జ్‌గా ప్రకటించారు. రఘునాథపల్లి మండల ఇన్చార్జిగా కొడదేటి కుమార్, లింగాల ఘనపురం మండల ఇంచార్జి సందేన రవీందర్, స్టేషన్ ఘనపూర్ మండల ఇన్చార్జిగా చాడ ఏలియా, చిల్పూర్ మండల్ ఇన్చార్జిగా ఆరూరి శ్రీనివాస్, దేవరుప్పుల మండలం ఇంచార్జ్ పడమటి నరసింహ, జనగామ మండలం ఇన్చార్జిగా గుర్రం శాంసన్, నిర్మల భాస్కర్, బచ్చన్నపేట మండల ఇన్చార్జిగా గువ్వల రవి, జఫర్గడ్ మండల ఇన్చార్జిగా చింత ఎల్లా స్వామి, నర్మెట్ట మండల ఇన్చార్జిగా అంబేద్కర్, తరిగొప్పుల మండల ఇన్చార్జిగా గద్దల కిషోర్, జనగామ టౌన్ ఇన్చార్జిగా కంతి రామ్ ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో ఎం.ఇ.ఎఫ్. జాతీయ నాయకులు చెప్పాల ప్రసాద్, సీనియర్ నాయకులు కొయ్యడ మల్లేష్, వి.హెచ్.పి.ఎస్ నాయకులు తాళ్లపల్లి కుమార్, బిర్రు నాగేష్, సురేష్ మహజన్, హరికృష్ణ, ఇనుముల యాదగిరి, గడ్డం సోమరాజు, పాలమకుల శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

# తెలంగాణలో తిరుగులేని రాజకీయ శక్తిగా బిజెపి

## బిజెపి ఎక్కడుందన్న కెసిఆర్‌తోనే "బిజెపి జపం"

**కరీంనగర్ మే 05 (ప్రజామంటలు):** తెలంగాణలో బిజెపి తిరుగులేని రాజకీయ శక్తిగా అవతరించిందని, బిజెపి తెలంగాణలో ఎక్కడుందన్న ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు "బిజెపి జపం" చేస్తున్నారని, రాష్ట్రంలో టిఆర్ఎస్‌కి దీటుగా నిలిచేలా



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ తీసుకుంటున్న నిర్ణయాలతో కేసీఆర్ సర్కార్ ఉక్కిరి బిక్కిరి అవుతుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు తలపెట్టిన ప్రజా సంగ్రామ యాత్ర 2 లో భాగంగా మహబూబ్ నగర్ లో జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరయ్యే జనం గోస-బిజెపి భరోసా సభకు కరీంనగర్ నుండి బీజేపీ శ్రేణులతో కలిసి ఆయన అక్కడికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణలో టిఆర్ఎస్ కుటుంబ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని, ప్రజలంతా దేశంలో, రాష్ట్రంలో బీజేపీ నాయకత్వాన్ని బలంగా కోరుకుంటున్నారని చెప్పారు. తెలంగాణలో బీజేపీని లెక్కలోకి తీసుకోం, ఇక్కడ ఆ పార్టీ ఎక్కడ ఉంది..? అని పలు సందర్భాల్లో మాట్లాడిన ముఖ్యమంత్రి కెసిఆర్ ను అనునిత్యం బీజేపీ గురించి ఆలోచించే విధంగా, మాట్లాడే స్థాయికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ పార్టీని తీసుకువచ్చారని పేర్కొన్నారు. లోగడ దుబ్బాక, జిహెచ్ఎంసి, హుజురాబాద్ ఎన్నికల్లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ అనుసరించిన వ్యూహాలు, పద్ధతులతో ఆ ఎన్నికల్లో టీఆర్ఎస్ ఓటమి పాలైందని, ఆ విజయాలతో బిజెపి తెలంగాణలో ఎదురులేని శక్తిగా అవతరించిందన్నారు. బండి సంజయ్ కుమార్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన అనంతరం టిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా, రైతు వ్యతిరేక విధానాలు, ధోరణిపై చేపడుతున్న అనేక ఆందోళనతో కెసిఆర్ ప్రభుత్వం దిక్కుతోచని స్థితిలో ఉందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి చేపట్టిన అనేక ఆందోళన కార్యక్రమాల్లో విజయం సాధించిందని, చాలా విషయాల్లో ప్రభుత్వం తన నిర్ణయాలను మార్పు చేసుకుందని తెలిపారు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలోటిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ ప్రకటన, రైతుల పంట కొనుగోలు ప్రకటనలు బిజెపి పోరాట ఫలితమేనన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీ ప్రత్యామ్నాయంగా బిజెపి అవతరించిందని,ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీఆర్ఎస్ పార్టీని ధీటుగా ఎదుర్కోవడానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ తనదైన శైలిలో అడుగులు వేస్తు, పార్టీ శ్రేణులను ముందుకు నడిపిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.

# మే 15న బండ మైసమ్మ నగర్ ఇండ్ల ప్రారంభం

## - మంత్రి తలసాని

**సికింద్రాబాద్ మే 05 (ప్రజామంటలు):** సనత్ నగర్ నియోజకవర్గం బన్సీలాల్ పేట డివిజన్‌లోని బండ మైసమ్మనగర్‌లో రూ.27.20 కోట్ల రూపాయలతో నిర్మించిన 310 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఈ నెల 15 వ తేదీన ప్రారంభించి లబ్దిదారులకు అందజేయనున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఇప్పటికి ఇంకా మిగిలిన కొన్ని పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేయాలని హౌసింగ్, రెవెన్యూ అధికారులను మంత్రి ఆదేశించారు. ఇండ్ల కేటాయింపులో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా కాలనీ ప్రజల సమక్షంలోనే అర్హులను ఎంపిక చేసినట్లు వివరించారు. ఇప్పటి వరకు నియోజకవర్గ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా ఇదే విధంగా లబ్దిదారుల సమక్షంలోనే అర్హులను ఎంపిక చేసి లాటరీ పద్ధతిలో ఇండ్లను కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలోని నెక్లెస్ రోడ్ లోని అంబేద్కర్ నగర్ లో గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ లో నిర్మించిన 26 షాప్ లు, మిగిలిన ఇండ్లు, పొట్టి శ్రీరాములు నగర్ లో 9 షాప్ లు, జీవైఆర్ కాంపౌండ్ లో 6 షాప్ లు, మిగిలిన ఇండ్ల ను అర్హులకు కేటాయించేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ



సమావేశంలో సికింద్రాబాద్ ఆర్డీవో వసంత, హౌసింగ్ సీఈ సురేష్, ఈఈ వెంకటదాసు రెడ్డి, సికింద్రాబాద్, ముషీరాబాద్, ఖైరతాబాద్ తహసిల్దార్ లు బాల శంకర్, అయ్యప్ప, మహ్మద్ అన్వర్, భూ సేకరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ ముకుంద రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలి

## - టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షులు జైపాల్

**జగిత్యాల టౌన్ మే 05 (ప్రజామంటలు):** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నల్లాల జైపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జగిత్యాల పట్టణంలోని తహశీల్ చౌరస్తాలోని ఆర్డీవో కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేపట్టారు. గడువు పొడగిస్తున్న అక్రిడేషన్ కార్డుల స్థానంలో వెంటనే నూతన అక్రిడేషన్లు జారీ చేయాలని, అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో జర్నలిస్ట్ హెల్త్ కార్డులు వర్తించేలా జీవో జారీ చేయాలని, జాప్యం చేయకుండా వెంటనే ఇళ్ల స్థలాలు/డబులు బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలనే ప్రధాన డిమాండ్ తో చేపట్టిన నిరాహారదీక్షలో జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి వెంకట రమణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు మదన్ మోహన్, జాతీయ కార్యవర్గ సభ్యుడు జీవన్ రెడ్డి, కోశాధికారి మెన్నెని శ్రీనివాస్ రావు,కట్కూరి మల్లేశం, గుర్రం చంద్రశేఖర్, గురుమంతుల నారాయణ, కాంతారావు, మాకు రాజలింగం, గాజుల శ్రీనివాస్, ఆముద లింగా రెడ్డి, పూర్ణచందర్, లక్ష్మన్, మతిన్, లవంగా గణేష్, కరుణాకర్ రావు, ఉప్పులేటి నరేష్ , చిరంజీవి పాల్గొన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుల సంఘీభావం టిడబ్ల్యూజేఎఫ్ చేపట్టిన దీక్షకు జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు



ఎన్నం కిషన్ రెడ్డి, చీటి శ్రీనివాస్ రావు లు సంఘీభావం తెలిపారు. జర్నలిస్టులు కాంగ్రెస్, బిజెపి టిడిపి నేతలు బండ శంకర్, గాజుల రాజేందర్, కోర్టు శ్రీనివాస్, సిపెల్లి రవీందర్, మహంకాళి రాజన్న, అక్కేనపల్లి కాశినాథమ్, శ్రీధర్, టీబీసి రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తదితరులు సంఘీభావం తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, సంపూర్ణచారి, తిరునగరి శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి లు దీక్షా శిభిరంలో కూర్చున్న జర్నలిస్టులకు నిమ్మ రసం ఇచ్చి నిరాహార దీక్ష ను విరమింపజేశారు.



హుస్నాబాద్ పట్టణం ఆరెపల్లిలో నిరుపేద కుటుంబానికి లెంకల రేణుక ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి ఆదేశం మేరకు ఆర్థిక సహాయం అందజేసిన మంజులక్క యువసేన సభ్యులు

## డివైఎఫ్ఐ జాతీయ మహాసభలను

# జయప్రదం చేయండి

## - డివైఎఫ్ఐ ప్రతినిధి తిరుపతి

**కరీంనగర్ మే 05 (ప్రజామంటలు):** ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. తిరుపతి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. స్థానిక జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు నరేష్ పటేల్ అధ్యక్షతన నిర్వహించారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ అఖిల భారత పదకొండవ మహాసభలు మే 12 నుంచి 15 వరకు పశ్చిమ బెంగాల్ కలకత్తా నగరం, 24 పరగణాల జిల్లా, సాల్ట్ లేక్ లో జరగనున్నవి జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా మే 12 తారీఖున కలకత్తా నగరంలో భారీ యువజన ర్యాలీ, బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ బహిరంగ సభ జయప్రదంకి అధిక సంఖ్యలో యువతీ యువకులు, డివైఎఫ్ఐ కార్యకర్తలు, నాయకులు కదలాలి అని ఆయన పిలుపునిచ్చారు. మేక్ ఇన్ ఇండియా పేరుతోటి అధికారంలో వచ్చిన మోడీ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో దేశంలో నిరుద్యోగ యువత మోడీ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన అన్నారు.ఈ సమావేశంలో తేజావత్ రాజు సునీల్ మహేందర్ వినయ్ మహేష్ రాజు రాజేందర్ పాల్గొన్నారు.

# మే 7 నుండి ధర్మపురిలో బ్రహ్మోత్సవం

**ధర్మపురి మే 05(ప్రజామంటలు):** ఈనెల 7వ తేదీ నుండి 14వ తేది వరకు ధర్మపురిలో జరుగు శ్రీ స్వామివారి నృసింహ నవరాత్రి ఉత్సవాలకు రావాల్సిందిగా జగిత్యాల జిల్లా కలెక్టర్, జెడ్పి చైర్మన్ దావ వసంత. జగిత్యాల ఎమ్మెల్యే



సంజయ్ కుమార్‌లకు స్వామి వారి ప్రసాదం ఆహ్వానం పత్రిక అందించారు. కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, రెనవేషన్ కమిటి సభ్యులు ఇందారపు రామన్న, గందె పద్మ, అక్కనపల్లి సురేందర్, వీరవేణి కొమురయ్య, చుక్క రవి, ఇనుగంటి రమ, గునిశెట్టి రవీందర్, పల్లెర్ల సురేందర్, గుంపుల రమేష్, వేముల నరేష్, జైన రాజమౌళి, సంగం సురేష్ పాల్గొన్నారు.



వరంగల్ రైతు సంఘర్షణ సభకు రైతుల పక్షాన పోరాటానికి సమర శంఖం పూరించడానికి వస్తున్న జాతీయ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ బహిరంగ సభకు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా రైతులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన టీపీసీసీ కార్యదర్శి సుప్రభాత రావు, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, సత్యనారాయణ రెడ్డి, ఏ్రజా.

# లంబాడిపల్లి గ్రామంలో చిరుతల రామాయణ ప్రదర్శన

**చిగురుమామిడి మే 05 (ప్రజామంటలు):** మండలంలోని లంబాడి పల్లి గ్రామంలో కళాకారుల జిల్లా సహాయ కార్యదర్శి చందబోయిన పరుశురాం ఆధ్వర్యంలో గ్రామ కళాకారులచే చిరుతల రామాయణ ప్రదర్శన ఘనంగా



నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు ఎస్సై దాస సుధాకర్, సర్పంచ్ నాగెల్లి వకుల లక్ష్మా రెడ్డి, ఉప సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, కళాకారుల మండల కమిటీ అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి, టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంద కిష్టయ్య సంపత్, లక్ష్మణ్, కొమురయ్య, మల్లయ్య, మల్లికార్జున్ రెడ్డి, చంద్రారెడ్డి, రవీందర్, బొందయ్య, సంపత్ రెడ్డి, తిరుపతి, రాజు, సంపత్, శ్రీనివాస్, నరసయ్య తదితరులతోపాటు మండలంలోని అన్ని గ్రామాల కళాకారులు పాల్గొన్నారు.

## అడ్డగుట్టలో అంజన్ కుమార్

# జన్మదిన వేడుకలు

**సికింద్రాబాద్ మే 05 (ప్రజామంటలు):** టీపీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ మందడి అంజన్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలను గురువారం సికింద్రాబాద్ అడ్డగుట్ట ప్రభుత్వ ఆసుపత్రిలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా



నిర్వహించారు. టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ దాడిగా సందీప్ రాజు, డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గంట రాజు సాగర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ మురళి సమక్షంలో కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు పేషంట్లకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్స్, స్వీట్లు పంపిణీ చేశారు. అంజన్ కుమార్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజా సేవలో తరించాలని నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు నాగభూషణం, కొమరమ్మ, నారాయణ, సుదర్శన్, ఎండీ.యూసుఫ్, లక్ష్మీయాదవ్, గాడికాని సంతోష్ కుమార్, అనంత కృష్ణారావు, భూపతి హరి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**రుద్రంగి మే 05 (ప్రజమంటలు):** రైతుల మేలు కోరి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ పిసరి భూమయ్య అన్నారు. సహకార సంఘం ద్వారా మానాల



గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రన్ని ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ పిసరి భూమయ్య మాట్లాడుతూ.... అన్నదాతలకు అండగా ఉండాల్సిన కేంద్ర ప్రభుత్వం నిలవలేదని, మానవతకు మారుపేరు అయినా ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల కష్టాలను ఉద్యమ సమయంలో స్వయంగా చూడడంతో ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు అండగా నిలబడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చెర్మెన్ ఎలెటి చిన్నారెడ్డి, వైస్ చెర్మెన్ అంబర్ సింగ్, మండల టీఆరెస్ పార్టీ అధ్యక్షుడు దెగవత్ తిరుపతి, విడిసి చెర్మెన్ జక్కు జెలెందర్, డైరెక్టర్ లు జుల భూమన్న, కోడూరి రమేష్, గూగులోత్ శ్యామ్ సుందర్, లోలవత్ దేవా, రవి, మోహన్, జక్కు వంశీ, నాయిని రాజేశం, సీఈఓ రాజారాం, రవీందర్, జక్కు చిన్నారెడ్డి, తిరుపతి, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు

**కరీంనగర్ మే 05 (ప్రజామంటలు):** నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలు పట్టణంలో గురువారం నగర కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలంగాణ చౌక్ లో భారీ కేక్ ను కట్ చేసి పంచిపెట్టారు. ఖారా?న గడ్డ ప్రభుత్వ వికలాంగుల, వృద్ధుల ఆశ్రమం లో పండ్లు, బ్రెడ్ ను పంపిణీ చేశారు. 18వ డివిజన్ లోని రేకుర్తి అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి పంచిపెట్టారు. 19వ డివిజన్ పరిధిలోని రేకుర్తి లయన్స్ క్లబ్ ఉదార కంటి ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం నగరంలోని పాత బజార్ లోని సయ్యద్ కరీముల్లాషా షా దర్గాహ్‌లో చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు



నిర్వహించారు. నరేందర్ రెడ్డి ఆయుర్ ఆరోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, జీవితంలో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమద్ నవాబ్, శ్రావణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, లింగంపెల్లి బాబు, కుర్ర పోచయ్య, దండి రవీందర్, మామిడి సత్యనారాయణ రెడ్డి, గడ్డం విలస్ రెడ్డి, బాలబద్రి శంకర్, యనమల మంజుల, కొరివి అరుణ్, దన్న సింగ్, పొరండ్ల రమేష్, జీడి రమేష్, అజ్మత్, జీలకర్ర రమేష్, ముక్క భాస్కర్, యం.డి.సలీమొద్దిన్, ఎండి ఆమెర్, కాంపెల్లి కీర్తి కుమార్, యం.డి నదీమ్, యం.డి చాంద్, తమ్మడి ఏజ్రా, శేఖర్ బాబు, విక్టర్, నర్సయ్య, రాంరెడ్డి, ఆస్తపురం రమేష్, శబనా మహమ్మద్, శహింషా, హనీఫ్, సానది వెంకటేష్, ప్రవీణ్, రామూర్తి, రాంరెడ్డి, జాఫర్, దావూద్ బేగ్, సమీర్ ఖాద్రి, సఫ్దర్ మీర్జా పాల్గొన్నారు.

## రైతు సంఘర్షణ సభను విజయవంతం చేయాలి : బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి

**అక్కన్నపేట మే 05 (ప్రజామంటలు):** అక్కన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ మే 6 తేదీన వరంగల్ లో చేపట్టే రైతు సంఘర్షణ సభకు సంబందించి జన సమీకరణ కొరకు ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశముకు ముఖ్య అతిధిగా పాల్గొన్న హుస్నాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ.... నేడు వరంగల్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన మన బావి భారత ప్రధాని, ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ పాల్గొంటున్న రైతు సంఘర్షణ సభను హుస్నాబాద్ ప్రాంతం నుండి కార్యకర్తలు, నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని అక్కన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, కట్కూర్ సింగిల్విందో వైస్ చైర్మన్ భూపతి ముకుంద రెడ్డి, గుడాటిపల్లి సర్పంచ్ బద్దం రాజిరెడ్డి, సిద్దిపేట జిల్లా ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ గుగులోతు రాజు నాయక్, హుస్నాబాద్ సింగిల్విందో డైరెక్టర్ బుర్ర ప్రభాకర్, అక్కన్నపేట పట్టణ అధ్యక్షులు పిరెళ్ల లింగమూర్తి,కిసాన్ సెల్ ప్రెసిడెంట్ పోశెట్టి, మాజీ ఎంపీటి సి భాస్కర్ నాయక్, వీరితో పాటు 100 మంది ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వేంపేట్ వెంకటేశ్వర ఆలయ రాజ గోపురానికి ఎమ్మెల్యే భూమి పూజ

**మెట్‌పల్లి మే 05 (ప్రజామంటలు):** మెట్‌పల్లి మండలం వేంపేట్ గ్రామ వెంకటేశ్వర ఆలయంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట విద్యాసాగర్ రావు రాజగోపురం భూమి పూజ చేసిన అనంతరం ఆలయ కళ్యాణ మండపం ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఆలయ రాజ గోపురానికి 20 లక్షల 30 వేలతో నిర్మాణ కార్యక్రమం జరుగుతుందని అలాగే కళ్యాణ మండపం 5. లక్షలతో ఈరోజు ప్రారంభించడం జరిగిందని, తెలంగాణ ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి పాటు పడుతుందని తెలంగాణలోని ప్రముఖ దేవాలయాల్లో వందల కోట్లతో మంచిగా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో




సర్పంచ్ నల్ల యమున, ఎంపీపీ మారు సాయి రెడ్డి, ఎంపీటీసీ పుల్ల చంద్రశేఖర్ గౌడ్, సింగిల్విండో చైర్మన్ తీగల లింగరెడ్డి, ఉప సర్పంచ్ ప్రవీణ్, డైరెక్టర్స్ కొమ్ముల రాజేశ్వర్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్, నల్ల తిరుపతిరెడ్డి, మారం పెల్లి శ్రీనివాస్, ఏఎంసి వైస్ చైర్మన్ పూదారి సుధాకర్ గౌడ్, ఎంపీపీ వైస్ ప్రెసిడెంట్ రాజేందర్ గౌడ్, గ్రామ కుల సంఘ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి మండలం వేంపేట, మెట్ల చిట్టాపూర్, బండలింగాపూర్ గ్రామాల్లో మరియు ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్, ఇబ్రహీంపట్నం గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



# ముస్లింల నిజమైన పక్షపాతి మందకృష్ణ మాదిగ

ముస్లింల హక్కుల కోసం పోరాడింది. దాడులు జరిగితే ఉద్యమించింది..
సాచార్ నివేదిక అమలుకు నినదించింది.
రిజర్వేషన్ల వాటా కోసం స్పందించింది..
బట్టలు కాదు.. బ్రతుకు కావాలంటూ
రాజకీయ ప్రాతినిధ్యంకై రణం చేసింది..



ఉగ్రవాదుల పేరుతో ఎన్కౌంటర్ చేస్తే ముక్తకంఠంతో నిరసిస్తూ ఖండించింది.. హిందూ దేవాలయాలే కాదు ఘన చరిత్ర కల్గిన పవిత్ర మక్కా మసీదుకు కూడా వందకోట్లు కేటాయించాలని డిమాండ్ చేసింది. నసీమా అనే చిన్నారి గుండె కోసం తల్లడిల్లింది ఆరోగ్యశ్రీ పథకమై ఆయుస్సు పోసింది. ఆడ బిడ్డల మాన–ప్రాణాలను కాపాడే కర్తవ్యాన్ని భుజాన మోసింది. ముస్లింల గొంతై గర్జన చేసింది.తెలంగాణ పోరులో ముందున్నా దగా పడ్డ రహిమున్నిసా త్యాగాన్ని తట్టిలేపింది.

మదార్ సాహెబ్ అన్నను మాదిగ సంఘానికి జిల్లా అధ్యక్షుల్ని చేసి అనేక సామాజిక పోరాటాల్ని ముందుకు నడిపింది..మాదిగ హక్కులే మానవ హక్కులంటూ సమరం సాగించింది. తాను పెట్టిన పార్టీలో కూడా ప్రాతినిధ్యం కల్పించింది.. పలు జిల్లాలకు జిల్లా అధ్యక్షులుగా నియమించింది.. రజి హైదర్, ఇస్లాముద్దీన్ గార్లను లీడర్లుగా నిలబెట్టింది.

సెల్లులో బందీలు కాదు ముస్లింలు "బాద్ షా" లవ్వాలన్నది. షేక్ బందగీల్లా తెగువ చూపాలన్నది. వక్ఫ్ భూముల పరిరక్షణకు తన వానిని వినిపించింది. వారి అభివృద్ధి, అభ్యున్నతికి తనదైన శైలిలో శ్రమించింది.
దళిత్–ముస్లిం భాయ్ భాయ్"
"దళిత–ముస్లింల ఐక్యత వర్ధిల్లాలి" అనే నినాదం ఇచ్చింది.. బలమైన పునాది వేసింది.. ఆత్మీయతను పంచింది.. అనురాగాన్ని పెంచింది.

ఇలా చెప్పుకుంటు పోతే ఎన్నో ఉన్నాయి. అందుకే ముస్లింల పక్షాన నిలబడి నిరంతరం పోరు చేసింది, చేస్తుంది ఒక్కడే. మహాజన నేత మందకృష్ణ మాదిగ.
అతడే నిఖార్సయిన నాయకుడు, నిజమైన సమాజ సేవకుడు, అన్నివర్గాలకు ఆప్తుడు, ఎక్కడ అన్యాయం జరిగినా అక్కడ నిలబడి అక్కున చేర్చుకునే ఆత్మీయుడు, అపదొస్తే అండగా నిలిచే వ్యక్తి, సామాజిక న్యాయ స్వప్నం అతడే. మానవ హక్కుల రూపం అతడే మాన్యులు అన్న మందకృష్ణ మాదిగ.

కాబట్టి ముస్లింలు ఇప్పటికైనా సరికొత్త ఉద్యమ,రాజకీయ ప్రణాళికలతో ముందుకు నడవాలి.. ముస్లింల కోసం మాదిగలు చేసిన త్యాగాన్ని,పోరాటాన్ని మరవకుండా మదిన పెట్టుకోవాలి.

నాటి స్వాతంత్ర్య ఉద్యమ అనంతరం అంబేద్కర్ గారిని విశ్వసించక గాంధీ గారిని నమ్మి, వారు చేసిన కుట్రలకు బలై నష్టపోయినట్టుగా మరొకమారు మోసపోకండి.. కృష్ణ మాదిగ సారథ్యంలో సమరం సాగించండి

అలయ్.. బలయ్ తోనే లాడాయికి సిద్ధమవ్వండి.
ఈ పర్వదినమే దళిత, ముస్లిం వర్గాల ప్రజల్లో నూతన మార్పుకు నాంది కావాలని..
ఓటు చైతన్యంతో కూడిన రాజకీయ, ప్రజా చైతన్య పోరాటాలకు, శాశ్వత ఐక్యతకు రాజ్యాధికార సాధనకు కేంద్రమవ్వాలని, దానికి సామాజిక న్యాయమే, సమానత్వపు సూత్రమే పునాదిగా రాజ్యాంగ ప్రవేశిక లక్ష్యాలే మేనిఫెస్టోగా మహనీయుల మార్గంలో ముందుకు సాగాలని ఆదిశగా ఇప్పటినుండే అడుగులు పడాలని ఆశిస్తూ.. శుభాకాంక్షలులి తెలుపుతున్నాం.. మహాజన ఉద్యమ జేజేలు పలుకుతున్నాం..!

– వ్యాసకర్త
రాగల్ల ఉపేందర్ మాదిగ
ఎం.ఎస్.ఎఫ్. జాతీయ ప్రధాన కార్యదర్శి

## 54వ జన్మదినం సందర్భంగా దేహ దాన అంగీకార పత్రం అందజేత

**హుస్నాబాద్ మే 05 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు చెందిన తొండూరి ఎల్లయ్య బహుజన్ తన 54 వ పుట్టినరోజు సందర్భంగా తన మరణానంతరం దేహ దానం చేసేందుకు అంగీకార పత్రాన్ని తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల సంఘ ప్రతినిధులకు అందజేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు.



వివరాల్లోకి వెళితే అక్కన్న పేట గ్రామానికి చెందిన తొండూరి ఎల్లయ్య బహుజన్ తన 54వ జన్మదినాన్ని పురస్కరించుకుని తన మరణానంతరం నేత్ర, అవయవ, శరీర దానం చేస్తానని కాకతీయ మెడికల్ కళాశాల వరంగల్ కు అంగీకార పత్రాన్ని తెలంగాణ నేత్ర, అవయవ, శరీర దాతల సంఘ ప్రతినిధులు కొయ్యడ కొమురయ్య, బూట్ల రాజ మల్లయ్య, కొత్తపల్లి రాజేందర్ లకు గురువారం రోజున స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా అందజేశారు. ఈ సందర్భంగా తొండూరి ఎల్లయ్య బహుజన్ మాట్లాడుతూ తన మరణానంతరం సమాజానికి ఉపయోగపడాలనే ఉద్దేశంతో వైద్య విద్యార్థులకు ఉపయోగపడేలా తన మరణానంతరం నేత్రాలను, అవయవాలను, శరీరాన్ని దానం చేయుట కు అంగీకరిస్తూ నిర్ణయం తీసుకున్నాని వెల్లడించారు. అంతేకాకుండా తనకు కాళోజీ నారాయణరావు స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ సందర్భంగా ముందుకు వచ్చిన ఎల్లయ్య బహుజన్ మరియు ఆయన కుటుంబ సభ్యులను తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతలు సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ కొమురయ్య, సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బూట్ల రాజ మల్లయ్య, కొత్త పల్లి రాజేందర్ లు అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంతంలో ఎంతో మంది తమ మరణానంతరం దేహ దానాలకు ముందుకు వచ్చారని తెలిపారు. ముఖ్యంగా యువత తమ మరణానంతరం తమ పార్థివ దేహాలు వైద్య విద్యార్థులకు ఉపయోగపడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## మోడల్ స్కూల్ విద్యార్థినీలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**హుస్నాబాద్ మే 05 (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర మోడల్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ మరియు హాస్టల్ విద్యార్థినిలకు ర్యాగింగ్, ఇవిటీజింగ్ ,పోక్సో ,షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన హుస్నాబాద్ డివిజన్ షీటీమ్ సిబ్బంది. షీటీమ్



కంప్లైంట్ క్యూఆర్ కోడ్ గురించి తెలియజేస్తూ ఆన్లైన్ ద్వారా ఎక్కడి నుండి అయిన పిర్యాదు చేసేందుకు ఉపయోగపడే ఈ షీటీమ్ కంప్లైంట్ క్యూఆర్ కోడ్ స్కానర్ ను కలిగి ఉండాలని తమ ఫోన్ తో పోస్టర్ పై ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా https://qr.tspolice. gov. in అనే లింక్ వస్తుంది ఫిర్యాదు చేసే విధానం గురించి వాల్ పోస్టర్ ద్వారా అవగాహన కల్పించారు. మహిళలు మరియు విద్యార్థినిలు ఎలాంటి వేధింపుల గురయ్యేవారు, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అంతే కాకుండా మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్–100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు.
ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ వాట్సఅప్ నెంబర్ 7901100100, లేదా షిటీం వాట్సప్ నెంబర్ 7901640473 ఫోన్ చేసినచో మరియు (ఫేస్ బుక్, sdptsheteam) (మెయిల్ sdptsheteam@gmail.com), (ట్విట్టర్, @sdptsheteam) పిర్యాదు చేసినచో, వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, షీటిమ్ ఎఎస్ఐ మల్లేష్, కానిస్టేబుల్ దుద్యా నాయక్, మహిళా కానిస్టేబుల్ స్వప్న మరియు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ ఆడిటోరియంలో పురోహితులతో సమావేశం

### పురోహితులు ముహూర్తాలు పెట్టి ఆపరేషన్‌లకు ప్రోత్సహించరాదు : కలెక్టర్ ఆర్ వి కర్నన్

**కరీంనగర్ మే 05 (ప్రజామంటలు):** బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో మాతాశిశు కేంద్ర ఆసుపత్రి ప్రారంభోత్సవం సమయంలో కొందరు గైనకాలజిస్టు డాక్టర్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుతో మాట్లాడుతూ.... పురోహితులు ముహూర్తాలు



పెట్టడం వల్ల ప్రజలు డెలివరీ శస్త్ర చికిత్సల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపణలు చేయగా, మంత్రి అన్ని జిల్లాల కలెక్టర్లు పురోహితులతో మాట్లాడాలని తెలుపగా, కరీంనగర్ జిల్లా కలెక్టర్ అర్ వి కర్నన్ కలెక్టర్ ఆడిటోరియంలో పురోహితులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురోహితులు ముహూర్తాలు నిర్ణయించడం వల్ల డెలివరీ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని, కొన్ని సార్లు మాతా శిశువులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని కావున ముహూర్తాలు నిర్ణయించకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ పురోహితులు మంగళంపల్లి శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ.... పురోహితులు ఎవరు కూడా కావాలని ముహూర్తాలు చెప్పరని, ఒకవేళ ప్రజలు మంచి ముహూర్తాలు అదిగినట్లయితే నక్షత్ర బలాలు మాత్రమే తెలుపుతాము అని, ఒకవేళ దుర్ముహూర్తంలో శిశువులు జన్మిస్తే పురోహితులకు శాంతి హెూమాలు జరిపిస్తారే తప్ప, ముహూర్తాల వల్ల పురోహితులకు ఎలాంటి లాభాలు లేవని, డాక్టర్లే పని గట్టుకొని పురోహితులను అన అనవసరంగా సమస్యలోకి లాగుతున్నారని, ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళంపల్లి శ్రీనివాస్ శర్మ, మురళిదర్ శర్మ, నాగేశ్వర శర్మ, కొండపెల్లి సుధాకర్ శర్మ, మరియు అధికారులు పాల్గొన్నారు.

## కూలి పని చేసిన మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి

**మానకొండూర్ మే 05 (ప్రజామంటలు):** రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్ మరియు మానకొండూర్ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ కొద్దిసేపు కూలిపని చేసి అందరిని ఆశ్చర్యానికి గురి చేశారు. తొలిపొద్దు కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆయన వేకువ జామున మానకొండూర్ మండలంలో అన్నారం, లలితాపూర్,



మద్దికుంట గ్రామాల్లోని లబ్దిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసి కెళ్ళేదు గ్రామానికి తన కారులో బయలుదేరారు. రోడ్డు పక్కన చాలా మంది ఉపాధి హామీ కూలీలు ఎర్రటి ఎండలో సైతం కూలి పని చేస్తున్న దృశ్యాన్ని చూసి ఆయన కారులోంచి దిగి నేరుగా కూలీల వద్దకు వెళ్లి దాదాపు అరగంట పాటు వాళ్ళతో ముచ్చటించారు. ఎర్రటి ఎండలో ఎలా పని చేస్తున్నారు తల్లులారా ఎండ దెబ్బ తగిలే ప్రమాదం ఉంది జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. కూలీ గిట్టు బాటు అవుతుందా సల్ల పూటనే పనులు పూర్తి చేసుకొని ఇళ్లకు వెళ్ళండి అంటూ సూచించారు. ఎమ్మెల్యే రసమయి గడ్డపార తీసుకొని చకచకా మట్టిని తవ్వుతూ కొద్దిసేపు కూలీలతో కలిసి పని చేయడంతో కూలీలు అందరూ ఆచ్చర్యానికి గురయ్యారు. రసమయి మాట్లాడుతూ గతంలో నేను కూడా మీలాగే కూలి పనికి పోయాను, మీ అందరి ఆశీస్సులతో ఎమ్మెల్యేను అయ్యాను అంటూ చిరునవ్వు చిందిస్తూ రసమయి అక్కడి నుండి తిరుగు పయనమయ్యారు. కానీ ఎంత ఎదిగినా ఒదిగే నైజం మాత్రం కేవలం రసమయికే సొంతం అని అనుకుంటున్న కూలీలు.



## స్వర్ణకార సంక్షేమ సంఘ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**జగిత్యాల మే 05 (ప్రజామంటలు):** జగిత్యాల స్వర్ణకార కార్మిక సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం జిల్లా కేంద్రంలో గురువారం జరిగింది. ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... స్వర్ణకార సంఘం సభ్యులు సమైక్యంగా ఉండాలని సంఘం అభివృద్ధికి తమ వంతు సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీవీ సత్యం, సంకోజీ వెంకటరమణ, గాజుల రాజేందర్, తోగిటి గంగాధర్, బండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండే ఇంటర్ పరీక్షలు

### మాస్కు, వాటర్ బాటిల్ తప్పని సరిగా తెచ్చుకోవాలి

**భీమదేవరపల్లి మే05 (ప్రజామంటలు):** భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏకేవిఆర్ కళాశాలకు హాజరవుతున్న విద్యార్థులకు హాల్ టికెట్ తప్పనిసరి అని, పరీక్షకు గంట సమయం ముందు హాజరుకావాలని ఇంచార్జ్ ప్రిన్సిపాల్ భూపతి శ్రీకాంత్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 1 నిమిషం ఆలస్యమైనా అనుమతించ బడదని అన్నారు. పరీక్ష సెంటర్ కి సెల్ ఫోన్లు డిజిటల్ వాచ్ లు అనుమతించబడవని, మరియు విద్యార్థులు అందరూ తప్పనిసరిగా మాస్కు, వాటర్ బాటిల్ తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరిండెంట్ శ్రీలత, డిపార్మెంటల్ ఆఫీసర్ సదానందం, అడిషనల్ చీఫ్ సూపరిండెంట్ శ్రీకాంత్ మరియు ఎగ్జామ్ బ్రాంచ్ ఐలయ్య ఇతర స్టాఫ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ పంపిణీ

**జనగామ మే 05 (ప్రజామంటలు):** హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో జనగామ జిల్లా జనగామ మండల పరిధిలో ఉన్న వడ్లకొండ, మరిగడి, పెద్ద పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ ను గురువారం పంపిణీ చేసినట్టు ట్రస్ట్ కో ఆర్డినేటర్ మూడే రవి నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రవి నాయక్ మాట్లాడుతూ....



పిల్లలు బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరాలని, ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుండే సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని, విద్యార్థులను సూచించారు. ఈ నెల 23వ తేదీ నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నందున విద్యార్థులకు అవసరమయ్యే ఎగ్జామ్ కిట్ ను (ఎగ్జామ్ ప్యాడ్, జామెంట్రీ బాక్స్, లాంగ్ స్కేల్, బాల్ పెన్, పెన్సిల్, షాప్నర్, ఎరేజర్ లను) అందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద పహాడ్ సర్పంచ్ శ్రీలత, శ్రీధర్, ట్రస్ట్ సభ్యులు కరుణాకర్, ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ, ఐలయ్య, ఉపాధ్యాయులు పద్మజ, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## క్రాంతి జ్యోతి జాతీయ ఉగాది నంది పురస్కారం

### – అందుకున్న గుగ్గిళ్ల నర్సయ్య

**జనగామ మే 05 (ప్రజామంటలు):** హన్మకొండ జిల్లా పరకాల పద్మశాలి భవన్ లో జరిగిన క్రాంతి జ్యోతి జాతీయ ఉగాది నంది పురస్కారాలు సావిత్రిబాయి పూలే క్రాంతి జ్యోతి మహిళా సాధికార స్వచ్ఛత సేవా సంస్థ అంతర్జాతీయ నృత్య దినోత్సవం సాంస్కృతిక కళాకారులకు క్రాంతి జ్యోతి జాతీయ ఉగాది నంది పురస్కారాలు 2022 సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి, కళారత్న, దళిత రత్న, జనగామ జిల్లా నేలపోగుల ఎంపీటీసీ, గుగిల్ల నర్సయ్య గురువారం అందుకున్నారు. రుద్రమ ఫౌండేషన్ చైర్ పర్సన్ రజిని చేతుల మీదుగా జాతీయ ఉగాది నంది పురస్కారం అందుకున్నారు. అవార్డుకు ఎంపిక చేసిన నిర్వాహకులకు, ఎంతగానో ప్రోత్సహిస్తున్న గ్రామ ప్రజలు, కవులు, కళాకారులకు నర్సయ్య కృతజ్ఞతలు తెలిపారు.





కొడిమ్యాల మండల నమిలికొండ, శ్రీరాములపల్లి, తిప్పాయపల్లె, నల్లగొండ, చెప్యాల తో పాటు పలు గ్రామాల్లోని నర్సరీలను సందర్శించిన ఎంపీపీ మేనేని స్వర్ణలత రాజనర్సింగరావు. వారి వెంట పాల్గొన్న ఎంపీడీఓ పద్మజ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు కార్యదర్శులు, తదితరులు

తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా 50 వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని హైద్రాబాద్ పి.బి.ఆర్. కన్వెన్షన్ నాగోల్ లో జరిగిన జన్మదిన వేడుకల్లో శుభాకాంక్షలు తెలిపిన ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు, టి.ఆర్.ఎస్ జనగామ పట్టణ ఉపాధ్యక్షులు బిజ్జాల నవీన్ కుమార్ గుప్తా



# ఒత్తిడిని జయించడమే నిజమైన విజయం

**వారధి సేవా సంస్థ డైరెక్టర్: డా. అర్చన ఆచార్య**

**హైదారాబాద్ మే 05 (ప్రజామంటలు):** 10 వ తరగతి పరీక్షలు ప్రారంభమైయ్యే ఈ సమయం ప్రతి విద్యార్థికి కీలక తరుణం. కోవిడ్ నేపథ్యంలో గత రెండు సంవత్సరాలుగా ప్రత్యక్ష పరీక్షలకు దూరమైన విద్యార్థి లోకం ఈ సమయంలో ఒత్తిడికి లోనవడం సహజం. ఈ చిరుప్రాయంలో అంత ఒత్తిడిని ఎదుర్కోవడం వారికి ఒక పెద్ద సవాలే. ఇటువంటి కీలక సమయంలో విద్యార్థులు ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో, ఆ ఒత్తిడిని తమ విజయానికి




సోపానంగా ఎలా మార్చుకోవాలో తెలుపుతూ వారధి సేవా సంస్థ డైరెక్టర్, ప్రముఖ విద్యావేత్త, మోటివేషనల్ స్పీకర్ డా. అర్చన ఆచార్య గారి నేతృత్వంలో విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. అల్వాల్ యాదమ్మనగర్ లోని డాఫోడిల్స్ హై స్కూల్ లోని పదవ తరగతి విద్యార్థులకు "వారధి" వారు పరీక్షల ఒత్తిడి, దాని కారణాలు, దుష్ఫలితాలు, ఒత్తిడిని ఎదుర్కోవడం ఎలా? ఒత్తిడిని ఒక ఆయుధంలా మలుచుకొని విజయం సాధించడం ఎలా? తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఇటువంటి కీలక తరుణంలో విద్యార్థుల మానసిక వికాసానికి, వారిలో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించటానికి ఇలాంటి కార్యశాలలు ఎంతో అవసరమని, ఇవి వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే. సౌమ్య తెలిపారు. ఇటువంటి ముఖ్యమైన కార్యశాలను తమ పాఠశాలలో నిర్వహించినందుకు ఆమె వారధి సేవా సంస్థ వారికి ధన్యావాదాలు తెలిపారు.

# స్కూటీని ఢీకొట్టిన కారు : ఒకరి పరిస్థితి విషమం

**కారులో ప్రయాణిస్తున్న వారు పరారు**

**హుస్నాబాద్ మే 05 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని కరీంనగర్ నుండి హుస్నాబాద్ కు వస్తున్న కారు నంబర్ టిఎస్ 07యూఎఫ్ 0239 స్కూటీ పై వెళుతున్న ఇద్దరికి అతివేగంతో ఢీకొట్టడంతో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నవాబ్ పేటకు చెందిన ఎన్నం నవీన్, ఒడ్డపల్లి శంకర్ స్కూటీ పై హుస్నాబాద్ నుండి నవాబ్ పేట కు వెళ్తున్న క్రమంలో కరీంనగర్ నుండి హుస్నాబాద్ కి



వస్తున్న కారు హుస్నాబాద్ ఎంట్రన్స్ సబ్ స్టేషన్ వద్దకు రాగానే కారు అదుపు తప్పి స్కూటీ పై వస్తున్న వారిని ఢీ కొట్టడంతో నవీన్, శంకర్ అక్కడికక్కడే కుప్పకూలి పోయారు. స్థానికులు 108 కి ఫోన్ చేయగా క్షతగాత్రులను హుటాహుటిన వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. కారులో ప్రయాణిస్తున్న వారు పరారు కాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రజలకు అండగా నిలిచే ఆయుధాలు జర్నలిస్టులు

**జగిత్యాల మే 05 (ప్రజామంటలు):** ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలు జర్నలిస్టు లని, ప్రజలకు అండగా నిలిచే ఆయుధాలు జర్నలిస్టులేనని టీబీసి జే ఏసి రాష్ట్ర అధ్యక్షుడు, టీ ఉద్యోగ, పెన్షనర్ల జేఏసీ గౌరవ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అన్నారు. గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న నిరాహార దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. అనంతరం హరి అశోక్ కుమార్




మాట్లాడుతూ.... సమాజంలో మంచి, చెడులను ఎత్తి చూపి ఏ స్వార్థం లేకుండా ప్రజల శ్రేయస్సు కోరుకునేది పత్రికా విలేఖరులేనని అన్నారు. వారు కోరుతున్న డిమాండ్ల కోసం ప్రజా సంఘాలు నిరాహార దీక్షలు చేయడం అనే వ్యవస్థ రావాలని కోరుకుందామన్నారు. గాంధీ నుంచి అంబేద్కర్ వరకు పలువురు మహనీయులు పత్రికల్లో పనిచేశారని గుర్తు చేశారు. ఇంకా ఎలాంటి జాప్యం లేకుండా జిల్లాలోని జర్నలిస్టు లకు ఇండ్ల స్థలాలు,డబుల్ బెడ్ రూం లు మంజూరు చేయాలని, అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఆరోగ్య కార్డులపై నగదు రహిత వైద్య సేవలు అందించాలని, నూతన అక్రిడేశన్ కార్డులు ఇవ్వాలన్నారు. జిల్లా కేంద్రంలో వెల్నెస్ సెంటర్ మంజూరుకు మంత్రి హరీశ్ రావు హామీ ఇచ్చారని తెలిపారు. కరోనా బారిన పడి, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులకు నివాళులు అర్పించారు.

# వెంపేట్ గ్రామంలో విశాల సహకార సంఘం వారి వద్ద కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మెట్ పల్లి మే 05 (ప్రజామంటలు):** మెట్ పల్లి మండలం వేంపేట్ గ్రామంలో విశాల సహకార సంఘం వారి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల



విద్యాసాగర్ రావు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయమని తేల్చిచెప్పినా, రైతుల శ్రేయస్సు కోసం వడ్ల కొనుగోలు కేంద్రాలను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్నారని మద్దతు ధర 1960 రూపాయలు క్వింటాలుకు పండిన ప్రతి వరి గింజ కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ తీగల లింగారెడ్డి, వైస్ చైర్మన్ సురుకంటి సంజీవరెడ్డి, సర్పంచ్ నల్ల యమున, ఎంపీపీ మారు సాయి రెడ్డి, డైరెక్టర్స్ కొమ్ముల రాజేశ్వర్రెడ్డి, గడ్డం శ్రీనివాస్, ఎంపిటిసి పుల్ల చంద్రశేఖర్ గౌడ్, నల్ల తిరుపతిరెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ పూదారి సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# సినిమాలతో టీనేజీ లైఫ్‌ను మిస్సయ్యాను

అచ్చం తెలుగింటి ఆడపడచుగా అందరినీ అలరించిన నటి సితార. ఆమె ఇప్పుడు పలు క్యారెక్టర్ రోల్స్‌తో అలరిస్తోంది. హీరోయిన్‌గా తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషలలో 100 కి పైగా సినిమాలు చేసి సౌత్ సినిమా ఇండస్ట్రీలలో తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకున్నారు సీనియర్ నటి సితార. ప్రస్తుత ఆమె పలు చిత్రాలలో కీలక పాత్రలను పోషిస్తూ ఆకట్టుకుంటున్నారు. సితార తాజాగా తన కెరీర్‌లో జరిగిన ఎన్నో విషయాను అభిమానులతో పంచుకున్నారు. దీనిలో భాగంగా.. 'చిన్న వయసులోనే హీరోయిన్ అవ్వడం వల్ల టీనేజ్ లైఫ్‌ను చాలా మిస్సయ్యానని అన్నారు. కాలేజ్‌కి వెళ్లినా సినిమాలతో బిజీగా ఉండడం వల్ల ఆ దశను పూర్తిగా ఆస్వాదించలేకపోయాననే అనే బాధ ఉంది. కొన్ని పొరపాట్లు చేసిన సందర్భాలు ఉన్నాయి. సడన్‌గా నాన్నని కోల్పోయినప్పుడు చాలా వెలితిగా అనిపించింది. మనమేం చేయలేం. అప్పుడు నాన్న చెప్పిన చిన్న చిన్న పనులు చేసి ఉండాల్సింది అనిపించింది. కానీ, ఇప్పుడు ఏం చేయలేం. అలాంటి పొరపాట్లు చేయకూడదని నేర్చుకున్నాను. అలాగే, కొన్నిసార్లు సినిమా వైఫల్యానికి నన్ను నిందించారు. నేను తేలిగ్గా తీసుకున్నాను. ఎంతో బిజీగా ఉన్న నేను కొన్నిసార్లు చేతిలో పనిలేక ఖాళీగా కూర్చున్నాను. జీవితం ఏది ఇచ్చినా స్వీకరించాల్సిందే.. అనే మనస్థత్వం నాది. అందుకే బాధపడలేదు. మన అర్హతకు తగ్గది మనకు తప్పక లభిస్తుందని ఆశతో ఉంటానని సితార అన్నారు.



# మెగా 154 కోసం రవితేజ రెడీ

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న వరుస చిత్రాల్లో బాబీ దర్శకత్వంలోని మూవీ ఒకటి. మెగా154గా కథను కీలకమలుపు తిప్పే పాత్రను చేయబోతు న్నారట. ఇందులో ఆయన పోలీస్ ఆఫీసర్ పాత్ర చేస్తున్నట్టు



పిలుచుకుంటున్న ఈ సినిమాలో శ్రుతి హాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై సినిమా నిర్మాణం జరుపుకుంటోంది. 'వాల్తేరు వీరయ్య' అనే మాసీ టైటిల్‌ను ఖాయం చేసినట్టు సమాచారం. వాల్తేరు సముద్ర తీరం నేపథ్యంలో సాగే యాక్షన్ థ్రిల్లర్‌గా సినిమా తెరకెక్కుతోంది. ఇందులోని చిరు పాత్రను 'ముఠామేస్త్రీ' తరహాలో రా అండ్ రగ్డ్‌గా డిజైన్ చేశాడట దర్శకుడు బాబీ. అలాగే సినిమాలో కామెడీ కూడా ఓ రేంజ్‌లో ఉండనుందట. కామెడీ టైమింగ్‌లో చిరు కింగ్. 'పవర్, వెంకీమామ' చిత్రాలతో కామెడీ ఎంటర్ టైనర్స్ తీయడంలో తన టాలెంట్ నిరూపించుకున్నాడు బాబీ. ఇక ఈ సినిమాలో రవితేజ పాత్రకూడా హైలైట్ కానుందట. చిరంజీవి తమ్ముడిగా టాక్స్ వినిపిస్తున్నాయి. మెగా154 చిత్రం మెయిన్ హైలైట్ ఏంటంటే... ఈ సినిమాలో చిరంజీవి అండర్‌కవర్ కాప్‌గా నటించబోతున్నారని తెలుస్తోంది. గతంలో 'రుస్తుం, స్టేట్ రౌడీ' చిత్రాల్లో చిరంజీవి అండర్‌కవర్ కాప్ పాత్రలనే పోషించారు. ఆ రెండు సినిమాలు అభిమానుల్ని ఓ రేంజ్‌లో అలరించాయి. ఇప్పుడు మరోసారి ఓ।ణజీ154 కోసం చిరు పోలీస్ పాత్రను చేయనుండడం విశేషంగా చెప్పుకోవాలి. రవితేజ సరసన కేథరిన్ ట్రెస్సా కథానాయికగా నటిస్తుండగా.. వారికి ఒక బేబీ కూడా ఉంటుందట. అయితే రవితేజ పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉంటుందట. త్వరలోనే రవితేజ, కేథరిన్‌లపై ఆసక్తికరమైన సన్నివేశాలు చిత్రీకరించబోతున్నారు.

# యశోదతో మళ్లీ సమంత బిజీ


దక్షిణాది అగ్ర కథానాయికల్లో ఒకరైన సమంత నటిస్తున్న లేటెస్ట్ మూవీ యశోద'. ఇది ఆమెకు ఫస్ట్ పాన్ ఇండియా చిత్రం. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఫస్ట్ గ్లింప్స్ ని మేకర్స్ ఆవిష్కరించారు. ఈ వీడియోలో సమంత ఓ ఆసుపత్రిలో బెడ్ పై నుంచి సడన్ గా పైకి లేచి.. తనని తాను ఆశ్చర్యంగా చూసుకుంటోంది. ఆమె చేతికి ఏదో బ్యాండ్ ఉండటాన్ని గమనిస్తుంది. తను ఎక్కడ ఉందనే విషయం ఆమెకు తెలియడం లేదు. ఆ ప్రదేశమంతా ఆమెకు కొత్తగా కనిపిస్తోంది. అక్కడి నుంచి నేరుగా నడుచుకుంటూ కిటికీ దగ్గరకు వెళ్లి బయట ఉన్న ఒక పావురాన్ని అందుకునే ప్రయత్నం చేసింది సామ్. కానీ వెంటనే ఆమెను ఓ ఊహాత్మక ప్రపంచంలోకి తీసుకెళ్తున్నట్లు ఈ గ్లిమ్స్‌లో చూపించారు. ఎలాంటి డైలాగ్స్ లేకుండా.. ఆకర్షణీయమైన విజువల్స్ మరియు థ్రిల్ కు గురి చేసే బ్యాక్గ్రౌండ్ స్కోర్ తో కూడిన 'యశోద' ఫస్ట్ గ్లిమ్స్ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇది సరికొత్త కాన్సెప్ట్ తో రూపొందుతోన్న సస్పెన్స్ థ్రిల్లర్ అని సూచిస్తోంది. యశోద చిత్రాన్ని దర్శకద్వయం హరి - హరీష్ తెరకెక్కిస్తున్నారు. శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మణిశర్మ సంగీతం సమకూర్చగా.. ఎం. సుకుమార్ సినిమాటోగ్రఫీ అందించారు. అశోక్ ఆర్ట్ డైరెక్టర్ గా.. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్ గా వర్క్ చేస్తున్నారు. ఇందులో సమంతతో పాటుగా వరలక్ష్మి శరత్ కుమార్ - రావు రమేష్ - ఉన్ని ముకుందన్ - కల్పిక గణెళిష్ - సంపత్ రాజ్ తదితరులు ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'యశోద' సినిమాని ఆగస్టు 12న తెలుగు తమిళ కన్నడ మలయాళ హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. 'జాను' సినిమా తర్వాత చాలా గ్యాప్ తీసుకొని 'పుష్ప' లో ఐటమ్ సాంగ్ తో ప్రేక్షకులను పలకరించింది సమంత. ఇటీవల విడుదలైన 'కణ్మణి రాంబో ఖతీజా' అనే డబ్బింగ్ మూవీ నిరాశపరిచింది. మరి 'యశోద' మూవీతో పాన్ ఇండియా స్థాయిలో సత్తా చాటుతుందేమో చూడాలి.



**ఇక కొంత కాలం కొడుకు కోసం...**

# సినిమాలకు బ్రేక్

లక్ష్మీ కళ్యాణం' సినిమాతో టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ కాజల్ అగర్వాల్. స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతున్నప్పుడే 2020లో వ్యాపారవేత్త గౌతమ్ కిచ్లును పెళ్లాడింది. ఇటీవలె మగబిడ్డకు జన్మనిచ్చిన కాజల్ ప్రస్తుతం మదర్‌వుడ్‌ని ఎంజాయ్ చేస్తోంది. అయితే తాజాగా కాజల్‌కు సంబంధించి ఓ వార్త నెట్టింట జోరుగా ప్రచారం జరుగుతుంది. కొడుకు కోసం పూర్తి సమయాన్ని కేటాయించాలని కాజల్ భావిస్తోందట. ఈ నేపథ్యంలోనే సినిమాలను దూరం కావాలనే నిర్ణయానికి వచ్చినట్లు టాక్ వినిపిస్తుంది. ఇప్పటికే పలువురు దర్శక నిర్మాతలతో కూడా చేసుకున్న అగ్రిమెంట్‌ను రద్దు చేసుకున్నట్లు తెలుస్తుంది. ఈ వార్తలపై త్వరలోనే క్లారిటీ రానుంది. ఇక గంలో కాజల్ చెలెలు నిషా అగర్వాల్ కూడా పెళ్లి తర్వాత సినిమాలకు దూరమైన సంగతి తెలిసిందే.







పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలో అమరేశ్వరాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమంలో ప్రముఖ టిఆర్ఎస్ నాయకుడు హైకోర్టు న్యాయవాది పూసాల సాయిరాం (మున్నా), మాజీ పీపీ మనోహర్ రావు దంపతులు పాల్గొన్నారు

# ములుకనూర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ భద్రత వారోత్సవములు

**భీమదేవరపల్లి మే 05 (ప్రజామంటలు):** భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్‌లో విద్యుత్ భద్రత వారోత్సవముల సందర్భంగా ఏడి కే. రాజు మాట్లాడుతూ ముఖ్యంగా వర్షాకాలంలో ఈదురు గాలుల వలన ప్రకృతి వైపరీత్యాల వలన తీగలు తెగిపోవడం స్తంభాలు విరగడం ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోవడం, ఎర్తింగ్ విఫలమవడం వలన వినియోగదారులు విద్యుత్ ప్రమాదాలకు గురవుతున్నారు. రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం వ్యవసాయ పంపుసెట్లు వినియోగించినప్పుడు కరెంటు మోటార్ గాని, పైపులు గాని, ఫుట్ వాల్వలను ఏమరుపాటుతో గాని, పొరపాటున కరెంటు ప్రసారం జరిగి ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వర్షాలు కురిసినప్పుడు విద్యుత్ స్తంభాల నుండి తెగిపడిన తీగలు స్టాటర్ లు మోటార్ ను తాకరాదని. వేలాడుతున్న కరెంటు తీగల గురించి లైన్లకు చెట్టు కొమ్మలు తాకి మంటలు లేస్తే అధికారులకు తెలపాలని తీగలు లూజుగా ఉన్న ఎలాంటి ప్రమాదాలకు గురైన మీ దగ్గరలో ఉన్న కరెంట్ ఆఫీస్ కు మరియు అధికారులకు తెలపాలన్నారు. సిబ్బందికి వారి వారి ప్రమాద నివారణ కోసం వారికీ ఎర్త్ రాడ్ లు మరియు హ్యాండ్ గ్లౌజులు అందించినారు. ఈ కార్యక్రమంలో ముల్కనూరు ఏ.ఇ. శంకరయ్య మరియు కొత్తకొండ ఏ.ఇ. రాములు మరియు తాళ్లపల్లి సామ్యూల్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

**విజయ్ పుట్టినరోజు 9న ..**

# లైగర్ సర్‌ప్రైజ్

హీరోల పుట్టినరోజులకి వాళ్ల సినిమాల అప్‌డేట్స్ రిలీజ్ కావడం కామన్. ఈ నెల 9న విజయ్ దేవరకొండ పుట్టినరోజు కావడంతో 'లైగర్' మూవీ టీమ్ కూడా ఏదో ఒక సర్‌ప్రైజ్ ఇస్తుందని ఫ్యాన్స్ చాలా



రోజులుగా వెయిట్ చేస్తున్నారు. వాళ్ల ఎదురు చూపులు వేస్ట్ కాలేదు. మే 9న నాలుగింటికి బిగ్ సర్‌ప్రైజ్ ఇవ్వనున్నట్టు మేకర్స్ నిన్న ప్రకటించారు. 'అతను ఆకలిగా ఉన్నాడు. ఇండియా కూడా ఆకలిగా ఉంది. ఇక అతన్ని చూపించే సమయం వచ్చేసింది' అంటూ విజయ్ క్యారెక్టర్‌ని రివీల్ చేయబోతున్నట్లు కన్‌ఫర్మ్ చేశారు. పూరి జగన్నాథ్ డైరెక్టర్ కావడం.. పూరి, చార్మిలతో పాటు కరణ్ జోహార్ కూడా నిర్మిస్తూ ఉండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. ఈ మూవీ కోసం విజయ్ పూర్తిగా మేకోవర్ కావడం కూడా ఎక్స్‌పెక్టేషన్స్‌ని పెంచింది. అచ్చమైన బాక్సర్ లుక్?లో తనని చూడాలంటే మరో నాలుగు రోజులు ఆగాల్సిందే మరి!

**7న సర్కారువారి పాట**

# ప్రీ రిలీజ్ ఈవెంట్

అభిమానులు, ప్రేక్షకులందరూ సర్కారు వారి పాట సినిమా నుంచి ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న సర్‌ప్రైజింగ్ అప్‌డేట్ వచ్చింది. అదే చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఎక్కడ నిర్వహించబోతున్నారన్న ఆత్రుత



అభిమానుల్లో ఉంది. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా జీఎంబీ ఎంట్టంల్గ÷న్మెంట్, మైత్రీ మూవీ మేకర్స్, 14 రీల్స్ ప్లస్ బ్యానర్లపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్, రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట సంయుక్తంగా నిర్మించిన చిత్రం ఇది. పరశురామ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో మహేష్ బాబు సరసన కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమాను మే 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ ప్రమోషన్ కార్యక్రమాలను జరుపుతున్నారు. దీనిలో భాగంగా భారీ స్థాయిలో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించబోతున్నారు. ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్న ఈ గ్రాండ్ ఈవెంట్‌కు హైదరాబాద్ పోలీస్ గ్రౌండ్స్ వేదిక కానుంది. తాజాగా మేకర్స్ ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఈ మేరకు సర్కారు వారి పాట సినిమాలోని మహేశ్ కొత్త పోస్టర్‌ను వదిలారు. ఇక ఈ సినిమాకు సంగీతం ఎస్ ఎస్ థమన్. నదియా, సముద్ర ఖని, వెన్నెల కిషోర్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com